అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :41 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 13 - నవంబర్- 2025

## కాళేశ్వరం కమిషన్‌పై విచారణ... జనవరికి వాయిదా

కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా
చర్యలు తీసుకోవద్దని పిటిషన్
పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్ జోషి, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్ రావు
ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు
ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3 వారాల సమయం




## 200 ఐఈడీ బాంబులతో దేశవ్యాప్తంగా పేలుళ్లు... ఉగ్రవాదుల కుట్ర!

ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో సంచలన విషయాలు
26/11 తరహాలో భారీ దాడులకు ఉగ్రవాదుల కుట్ర
200 శక్తిమంతమైన ఐఈడీ బాంబులు సిద్ధం చేసేందుకు ప్లాన్
కుట్ర వెనుక పాక్ ఉగ్రసంస్థ జైషే మహ్మద్ హస్తం
ఇప్పటికే 2900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం
కేసు దర్యాప్తు చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన దర్యాప్తులో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇది కేవలం ఒక్క చోటుకే పరిమితమైన దాడి కాదని, 26/11 ముంబయి తరహాలో మిగతా..2లో

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు




★ జనసేనలోకి డ్వాక్రా సంఘాల సభ్యులు
★ పవన్ కల్యాణ్ సిద్ధాంతాలే చేరికకు కారణమన్న సభ్యులు
★ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన చిలకం మధుసూదన్ రెడ్డి

## పేదలకి సొంతిల్లు ఉండాలనేది నా లక్ష్యం సీఎం చంద్రబాబు

- ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.
- ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు.
- మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు.




అన్నమయ్య జిల్లా, నవంబరు12 : తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ(బుధవారం) అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో

## అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి

- అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ 2025'
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యమని వెల్లడి
- ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు అత్యవసరని ఉద్ఘాటన
- నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు స్కిల్ సెన్సస్



అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, మిగతా..2లో

## బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడానికి షరతు విధించిన షేక్ హసీనా




- బంగ్లాదేశ్‌లో అందరి భాగస్వామ్యం ఉండేలా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలన్న హసీనా
- పార్టీపై నిషేధం ఎత్తివేత, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహిస్తే తిరిగి వెళతానని వెల్లడి
- భారత్‌తో సంబంధాలను యూనస్ ప్రభుత్వం ప్రమాదంలో పడేస్తోందని ఆందోళన

ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ...

## మన ఆత్మలను కదిలించలేదు

### ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు

- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి



ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. మిగతా..2లో

## వర్షాలతో 7500 రైతులకు నష్టం ఒక్కొక్కరికి వ్యాపారి రూ.7500 ఆర్థిక సాయం

- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా వ్యాపారవేత్త పీయూష్ దేశాయ్
- ఒక్కో రైతుకు రూ.7500 చొప్పున సాయం




ఢిల్లీ : గుజరాత్?లో ఎంతో మంది నిరుపేద బాలికలకు సాధికారత కల్పిస్తున్న 'హీరాబానో ఖామ్?కర్', ఇప్పుడు అకాల వర్షాల వల్ల ప్రభావితమైన రైతులకు ఆశాకిరణంగా మారింది. సూరత్?కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పీయూశ్?? భూరాభాయ్? దేశాయ్ ఒక్కో రైతుకు(కౌలుదారు) రూ. 7500 చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి కర్షకుల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు. మొత్తం 7500 మంది రైతులకు సహాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు? సూరత్?లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రకటించారు. అకాల వర్షాలు వల్ల? నష్టపోయిన రైతులు అక్కడి? ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. పారిశ్రామికవేత్త పీయూశ్? దేశాయ్? పేద బాలికల్లో విద్యను ప్రోత్సహించేందుకు

## జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు



- ప్రజా సమస్యలు గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే జాగృతి లక్ష్యమన్న కవిత
- నల్గొండ జిల్లాలో కీలక నేతలు ఉన్నా అభివృద్ధిలో వెనుకబడిందన్న కవిత
- జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదన్న కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి సంస్థతో పెట్టుకున్నవారు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని మిగతా..2లో

## మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు: మంత్రి అనిత

యువత మత్తు పదార్థాల జోలికి పోకుండా భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు.
మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు: మంత్రి అనిత
'అభ్యుదయం' సైకిల్ ర్యాలీని ప్రారంభించిన వంగలపూడి



పాయకరావుపేట, నవంబరు 12 : యువత మత్తు పదార్థాల జోలికి పోకుండా భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో పోలీస్ శాఖ తలపెట్టిన 'అభ్యుదయం' సైకిల్ ర్యాలీని బుధవారం ఆమె అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభించారు. 'కూటమి ప్రభుత్వం యువతకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. గంజాయిపై ఉక్కుపాదం మోపింది' అని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 25 రోజులపాటు, సుమారు 500 కిలోమీటర్ల మేర అభ్యుదయం సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. అనితతోపాటు డీఐజీ, ఎస్పీ సైకిల్ తొక్కుతూ పట్టణ శివారు వరకు వెళ్లారు.

## 20 రోజుల్లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం

- రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పురోగతిని అంచనా వేయడానికి కేంద్ర జల సంఘం
- నీరు తగ్గిన వెంటనే 15-20 రోజుల్లో పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతామని వెల్లడించారు.
- బ్యారేజీల మరమ్మతు ఖర్చు కాంట్రాక్టర్లదేనని ఈ సందర్భంగా ఉత్తమ్ స్పష్టం



హైదరాబాద్ : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. నీరు తగ్గిన వెంటనే 15-20 రోజుల్లో పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పురోగతిని అంచనా వేయడానికి కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి)తో సమన్వయంపై మంత్రి ఉత్తమ్ ఇవాళ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. సీడబ్ల్యూసీ, సీడబ్ల్యూపీఆర్ఎస్ పర్యవేక్షణలో బ్యారేజీల పునరుద్ధరణ చేపడతామని, మిగతా..2లో

అక్షర విజేత

గురువారం- 13 - నవంబర్- 2025

మొదటి పేజీ తరువాయి

## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ...

# మన ఆత్మలను కదిలించలేదు

"ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు

అమరావతి : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ధర్మవరం పట్టణంలో పలువురు ఆ పార్టీలో చేరారు. పట్టణంలోని 36వ వార్డు కొత్తపేట, శాంతినగర్‌కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు సహా సుమారు 100 కుటుంబాలు బుధవారం జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ వేదిక కాదని, ప్రజల ఆశలు, ఆశయాలకు ప్రతీక అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తాను నిరంతరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. "కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కరిస్తాను. నేను నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను" అని మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా..

# జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ

రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

## కాళేశ్వరం కమిషన్‌పై విచారణ... జనవరికి వాయిదా

కాళేశ్వరం కమిషన్ విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తి జీఎం మొయినుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అదేవిధంగా ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు నలుగురు పిటిషనర్లకు మరో మూడు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు కేసులో అంతకు ముందు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జనవరి రెండో వారానికి మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే.

# జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని అన్నారు. ఆసుపత్రుల్లో సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. జిల్లాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి పెద్ద నాయకులు ఉన్నప్పటికీ, జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో ఉందని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదని ఆమె అన్నారు. జిల్లాలో ప్రతిపక్షం లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు జాగృతిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆమె అన్నారు.

# 20 రోజుల్లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం

విజిలెన్స్, న్యాయకమిషన్ ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. డిజైన్, క్వాలిటీ లోపాలపై నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. పరీక్షలు పూర్తయ్యాక సీడబ్ల్యూసీ ఆమోదంతో పనులు మొదలు పెడతామన్నారు. బ్యారేజీల మరమ్మతు ఖర్చు కాంట్రాక్టర్లదేనని ఈ సందర్భంగా ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టులో ప్రజల డబ్బు ఉందని ప్రతి ప్రాజెక్టులో పారదర్శకత సాంకేతిక సమగ్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయ, ఇంజినీరింగ్ స్థాయిలో జరిగిన తప్పిదాల వల్లే కాళేశ్వరంలో నష్టం జరిగిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు సమ్మక్క సారక్క ప్రాజెక్ట్, సీతమ్మసాగర్, సీతారామసాగర్, మోదికుంట వాగు, చనక-కొరట, చిన్న కాళేశ్వరం వంటి పలు ప్రాజెక్టుల పురోగతిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదాలు త్వరితగతిన పొందాలని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో పై సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎర్రకోటపై రుధిరధార



భారతదేశ స్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి ప్రతీక లాంటి ఎర్రకోట నెత్తుటితో తడిసింది. దేశానికి గుండెకాయ లాంటి రాజధాని నగరం ఉగ్రదాడితో వణికిపోయింది. ఢిల్లీలోని హైసెక్యూరిటీ జోన్‌లో సోమవారం జరిగిన కారుబాంబు పేలుడులో పదమూడు మంది ప్రాణాలు కోల్పోయారు. అధికార సౌధాలకు కూతవేటు దూరంలో ఉగ్రఘాతుకం చోటుచేసుకోవడంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కొన్నాళ్లుగా బుసలు కొడుతున్న ఉగ్రవాదం ఇప్పుడు హఠాత్తుగా కాటు వేయడం ఆందోళన కలిగిస్తున్నది. ఫిదాయీన్ తరహాలో జరిగిన ఈ దాడి మూలాలు కశ్మీర్‌లో ఉన్నట్టు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తున్నది. కుట్రదారుల్లో ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ పేరు ప్రముఖంగా వినవస్తున్నది. ఎవరు బాధ్యులనేది దర్యాప్తులో తేలవచ్చు. కానీ, పౌరుల భద్రత మాత్రం డోలాయమానంలో పడిందన్నది వాస్తవం. ఉగ్రదాడుల నుంచి కూడా ఎన్నికల లబ్ధి పొందాలని చూసే బీజేపీ ప్రభుత్వం ఉగ్రదాడిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా నిఘా వ్యవస్థల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఇటీవలే హర్యానా, యూపీ, కశ్మీర్‌లో టెర్రర్ మాడ్యూల్స్ బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ డాక్టర్‌ను ఉగ్రవాదులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై గుజరాత్‌లో అరెస్టు చేశారు. వేర్వేరు చోట్ల భద్రతా దళాల దాడుల్లో భారీఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జరిగిన ఢిల్లీ పేలుడు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ (కేంద్రం, ఢిల్లీ, మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు బీజేపీ చేతుల్లోనే ఉన్నాయి) పర్యవేక్షణలో జరిగిన ఘోర నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నది. దేశ రాజధానిలో ఉగ్రదాడి జరగడం ఇదే ప్రథమం కాదు. 2001లో ఏకంగా పార్లమెంటుపైనే దాడి జరిగింది. ఎర్రకోట పరిసరాల్లోనూ ఉగ్రవాద చర్యలు జరిగాయి. కాంగ్రెస్ హయాంలో దాడులు జరిగినప్పుడు తాము అధికారంలోకి వస్తే ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని బీజేపీ చెప్పుకునేది. కానీ, నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరాక 11 ఏండ్లలో 68 ఉగ్రదాడులు జరిగాయి. 600 మందికి పైగా సైనికులు, పౌరులు ఆ దాడుల్లో మరణించారు. కాంగ్రెస్ పాలనలో పౌరులు ఎక్కువగా మరణిస్తే, బీజేపీ పాలనలో సైనికులు ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతుండటం గమనార్హం. పుల్వామా దాడిలో 40 మంది సైనికులు అమరులు కావడానికి నిఘా, భద్రతా నిర్వహణ లోపాలే కారణమనే విమర్శలు వచ్చాయి. గత ఏప్రిల్‌లో పహల్గాంలో జరిగిన భారీ ఉగ్రదాడిలో 26 మంది సాధారణ పౌరులు బలయ్యారు. ఆ దరిమిలా మోదీ సర్కార్ పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాద స్థావరాలను తుడిచిపెట్టినట్టు చెప్పుకున్నది. కానీ, తాజాగా ఢిల్లీలో జరిగిన కారుబాంబు పేలుడు ఈ లక్ష్యసాధన సంపూర్ణంగా సాధ్యం కాలేదనే సందేహాలకు తావిస్తున్నది. విపక్షాలపై నిరంతరం నిఘా పెట్టే సర్కార్.. ఉగ్రసంస్థల కదలికలను పసిగట్టి, దాడులను నివారించడంలో ఎందుకు విఫలమవుతున్నది? చిత్తశుద్ధి, ఆపై కార్యసిద్ధి లోపించడమే ఇందుకు కారణమని చెప్పక తప్పదు. దాడి జరిగిన తర్వాత హంగామా చేయడం కాదు,

# పేదలకి సొంతిల్లు ఉండాలనేది నా లక్ష్యం సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించారు సీఎం చంద్రబాబు.

### పేదవాడికి సొంతిల్లు ఉండాలి..

ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో %మీవీజు% పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే




నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు.

### జగన్‌పై షాకింగ్ కామెంట్స్

జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ఫైర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వర్షాలతో 7500 రైతులకు నష్టం- ఒక్కొక్కరికి వ్యాపారి రూ.7500 ఆర్థిక సాయం

మొదటి పేజీ తరువాయి




'హిహాబానో ఖమ్కర్?' ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఇప్పటివరకు 551 మంది బాలికలకు విద్యా సహాయం అందించారు. ఆదివారం (నవంబర్? 9) రోజున మరో 551 మంది బాలికలకు సహాయం చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఈ ప్రచారం ద్వారా లబ్ధిపొందిన మొత్తం బాలికల సంఖ్య 1,102కు చేరుకుంది. ఈ సందర్భంగా పీయూశ్? దేశాయ్? మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును బలోపేతం చేయడంలో బాలికలకు విద్య అందించడం ఉత్తమమైన మార్గం అని పేర్కొన్నారు. మోదీ దివంగత తల్లి హీరాబాయి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు. 21 వేల మంది నిరుపేద బాలికలకు, వారు చదువుకోవడానికి అయ్యే ఖర్చులను తీర్చడంలో సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యా ఔత్సాహికులు పీయూశ్? దేశాయ్? తీసుకున్న చొరవను ప్రశంసించారు. ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. దేశాయ్? సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు.

హీరాబానో ఖామ్‌కర్

ఎవరీ పీయూశ్ దేశాయ్??

బనస్కాంత జిల్లాలోని నానోటా గ్రామానికి చెందిన పీయూష్‌భాయ్ దేశాయ్ ప్రస్తుతం సూరత్‌లో వస్త్రాలు, రియల్? ఎస్టేట్?, ఆర్థిక రంగాల్లో తన వ్యాపారాలను నడుపుతున్నారు. ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా 'హీరాబానో ఖామ్?కర్'ను ప్రారంభించారు. ఈ ప్రచారం బాలికల విద్యకు కావాల్సిన వనరులను అందిస్తోంది. బాలికలకు విద్యను అందించడం వల్ల వారి పేదరికాన్ని విచ్ఛిన్నం చేయడమే కాకుండా, ఆర్థికంగా బలపడటానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని పీయూశ్? పేర్కొన్నారు. 'హీరాబానో ఖామ్?కర్?' ప్రచారం తన జీవితంలో అత్యంత సంతృప్తికరమైన పని అని ఆయన అంటున్నారు. కాగా ఈ ప్రచారాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్? పాటిల్? ప్రారంభించారు. కాగా పీయూశ్? దేశాయ్? రైతులకు ఆర్థిక సహాయం ప్రకటించడంతో ఆయనపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. 'వాతావరణంలో మార్పుల కారణంగా రైతులు పెను సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అదే విధంగా చాలా మంది కౌలు రైతులు ఇతరుల భూమిని సాగు చేసుకుంటారు. వారి ఉత్పత్తుల్లో కొంత భాగాన్ని కౌలుగా పంచుకుంటారు. భూమి రికార్డుల్లో వారి పేర్లు కనిపించకపోవడంతో, వారు సహాయ ప్యాకేజీలకు అర్హత సాధించడంలో ఇబ్బంది పడుతుంటారు. అటువంటి సమస్యలకు దేశాయ్ తీసుకున్న చొరవ చాలా మందికి మేలు చేస్తుంది' అని నెటిజన్లు భావిస్తున్నారు.

# బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడానికి షరతు విధించిన షేక్ హసీనా

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : బంగ్లాదేశ్‌కు తిరిగి రావడానికి షేక్ హసీనా ఒక షరతు విధించారు. తాను స్వదేశానికి తిరిగి రావాలంటే బంగ్లాదేశ్‌లో అందరి భాగస్వామ్యంతో కూడిన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఆమె అన్నారు. గత ఏడాది రిజర్వేషన్ల అల్లర్ల నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన షేక్ హసీనా భారతదేశంలో ఒక గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచుకుంటున్నారు. బంగ్లాలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఎత్తివేసి, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి వెళతానని ఆమె స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితులనే అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని షేక్ హసీనా పేర్కొన్నారు. ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంతో బలమైన



సంబంధాలు కొనసాగించామని, యూనస్ ప్రభుత్వం వచ్చాక మూర?త్వంతో వాటిని బలహీనపరుస్తున్నారని ఆమె విమర్శించారు. కష్టకాలంలో తనకు ఆశ్రయం కల్పించినందుకు భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, భారత ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో విఫలమయ్యానని, దాని నుంచి పాఠాలు నేర్చుకున్నట్లు ఆమె చెప్పారు. అయితే, ఆ సమయంలో విద్యార్థి సంఘాల నాయకులు కూడా బాధ్యత తీసుకుని ఉండాల్సిందని ఆమె అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ న్యాయస్థానంలో హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను ఆమె ఖండించారు. తనను రాజకీయంగా బలహీనపరిచేందుకే ఇలాంటి ఆరోపణలు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# 200 ఐఈడీ బాంబులతో దేశవ్యాప్తంగా పేలుళ్లు... ఉగ్రవాదుల కుట్ర!

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా వరుస పేలుళ్లతో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు భారీ కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్) బాంబులను సిద్ధం చేసే పనిలో ఉగ్రవాదులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదుల టార్గెట్ లిస్టులో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, రద్దీగా ఉండే షాపింగ్ మాల్స్‌లోనూ విధ్వంసం సృష్టించాలని పథకం రచించారు. జనవరి నుంచే ఈ కుట్రకు ప్రణాళికలు జరుగుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్




ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దాడుల కోసం పనిచేస్తున్న 'వైద్యుల టెర్రర్ మాడ్యూల్' గుట్టును అధికారులు రట్టు చేస్తున్నారు. ఇటీవలే జమ్మూకశ్మీర్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లలో కేంద్ర ఏజెన్సీలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం ఈ కుట్ర తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. పేలుడు జరిగిన ప్రాంతం నుంచి సేకరించిన 40 ఫోరెన్సిక్ నమూనాల్లో అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తు పురోగతిపై చర్చించేందుకు బుధవారం సాయంత్రం ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌తో ఉన్నతస్థాయి సమావేశం కానున్నారు ఈ ఉగ్ర ముఠా సభ్యులు టర్కీలో జైషే హ్యాండ్లర్లతో సమావేశమై కుట్రకు తుదిరూపు ఇచ్చినట్లు కూడా దర్యాప్తులో తేలింది. వాస్తవానికి దీపావళి పండుగ సమయంలోనే జనసమ్మర్థం ఉన్న ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, అది విఫలమైంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటివరకు 13 మంది మృతిచెందగా, అనేకమంది గాయపడ్డారు.

# అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి

అయితే మన అసలైన లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు. భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు



వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.

### 'స్కిల్ సెన్సస్'తో అంతరానికి చెక్

ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.

### స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. త్వరలో జరగబోయే సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలోపేతమవుతుంది" అని అన్నారు.

### విద్యా వ్యవస్థలో పంచ సూత్రాలు

ఉన్నత విద్యారంగాన్ని నాలెడ్జ్ అండ్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ఐదు కీలక అంశాలపై దృష్టి సారించామని లోకేష్ వివరించారు.

1. కరిక్యులమ్ టు కెరీర్: పరిశ్రమలతో కలిసి సిలబస్ రూపొందించి, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం.
2. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్: ప్రతి విశ్వవిద్యాలయంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయడం.
3. డిజిటల్ నైపుణ్యాలు: ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక కోర్సులను విస్తరించడం.
4. అంతర్జాతీయీకరణ: ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుని, విద్యను సాఫ్ట్ పవర్‌గా మార్చడం.
5. ప్రాంతీయ సమతుల్యత: పారిశ్రామికీకరణ కోసం క్లస్టర్ ఆధారిత విధానాన్ని అనుసరించడం.

ఈ కార్యక్రమంలో సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పడమెలా

సమస్త భారతీయులూ బిహార్ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించిన సమయంలో దేశ రాజధానిలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు, ఫరీదాబాద్‌లో భారీ ఎత్తున మందుగుండు సామగ్రి దొరకడంతో అంతా ఉలిక్కిపడ్డారు. ఢిల్లీలో ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రతి ఒక్కరికీ వారి బంధువుల నుంచి ఆందోళనతో ఫోన్లు వచ్చాయి. ఒకవైపు తీవ్రమైన కాలుష్యం, మరోవైపు పరిస్థితి సురక్షితంగా లేకపోవడంతో ఢిల్లీవాసులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దేశంలో రాజకీయ వాతావరణంపై కూడా ప్రజల అభిప్రాయం భిన్నంగా ఉన్నది. జరిగిన ఘటనకూ, బిహార్ ఎన్నికలకూ ముడివేసేవారూ ఎదురయ్యారు. 'ఈ బాంబు పేలుడు తర్వాత మంగళవారం బిహార్‌లో చివరి విడత పోలింగ్‌లో హిందూ ఓట్లు సంఘటితమైనా ఆశ్చర్యపోనక్కర్లేదు' అని సీనియర్ రాజకీయ విశ్లేషకుడు ఒకరు అన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఇది కారులో ఉన్న సీఎన్‌జీ సిలిండర్ పేలుడు మాత్రమేనని హోంమంత్రిత్వ శాఖ అధికారి ఒకరు నమ్మబలికారు. అయితే ఆ తర్వాత కొద్ది సేపట్లోనే అది ఉగ్రవాద దాడేనని ఆయన అంగీకరించారు. పహల్గామ్‌లో 26 మంది భారత పౌరులను ఉగ్రవాదులు విచక్షణా రహితంగా హతమార్చి, ఏడునెలలు కూడా పూర్తిగా గడవక ముందే దేశ రాజధాని నడిబొడ్డున ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగి అనేకమంది మరణించడం దేశ సార్వభౌమత్వాన్ని మరోసారి సవాలు చేసినట్లయింది. సౌత్ బ్లాక్‌లోని ప్రధానమంత్రి కార్యాలయమూ, లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని ఆయన నివాసమూ ఎర్రకోటకు సమీపంలోనే ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశ స్వావలంబన, వ్యూహాత్మక స్వతంత్రతను నిరూపించుకున్నామని, దేశంలోనే తయారు చేసిన ఆయుధాలతో ఉగ్రవాద నెట్‌వర్క్‌లను, పాక్‌లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశామని మోదీ గత ఆగస్టు 15న ఎర్రకోటపై నుంచి ప్రకటించారు. శ్రీకృష్ణుడి సుదర్శన చక్రం మిషన్‌ను ప్రారంభిస్తున్నామని దాని ద్వారా శత్రువు చొరబాట్లను తిప్పిగొట్టి అతి వేగంగా ఎదురుదాడులు చేసేందుకు సిద్ధంగా ఉంటామని కూడా ఆయన తన ఎర్రకోట ప్రసంగంలో తెలిపారు. విషాదకరమైన విషయం ఏమంటే పహల్గామ్ హత్యాకాండ లేవనెత్తిన అనేక ప్రశ్నలకు జవాబులు రాకముందే ఎర్రకోట సంఘటన సంభవించింది. పహల్గామ్ సంఘటన జమ్మూ%-%కశ్మీర్‌లో జరిగితే ఢిల్లీలో చోటుచేసుకున్న వైపరీత్యం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం 7 గంటలకు జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ పొలిమేరల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని, ఈ సారి జమ్మూ%-%కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు చెబుతున్నాయి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్. ఆ సంస్థ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద దౌష్ట్యాలకు పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, అవి దేశ రాజధాని దాకా వ్యాపించాయని, ఉగ్రవాదులు పేలుడు సామగ్రి కూడా భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభమయ్యాయి. మంగళవారం మెట్రోలో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లే మెట్రో రైలు చాలా ఖాళీగా కనపడింది. మెట్రోలో ప్రయాణీకులు భయంభయంగా కనపడ్డారు. ఎర్రకోట వద్ద మెట్రోను ఆపనే లేదు. ఈ నేపథ్యంలో ఇంకా ఎక్కడెక్కడ దేశంలో ఉగ్రవాద శిబిరాలున్నాయి? ఎంత పేలుడు సామగ్రి వారి వద్ద ఉన్నది? ఇంకా ఎన్ని ఘటనలు జరిగే అవకాశాలున్నాయి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్పగలరు? మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి కానీ అవేవీ సరిపోవడం లేదు. 'మేము ఈ సంఘటన లోతు దాకా వెళతాం. ఎవర్నీ వదిలిపెట్టం..' అని ప్రధానమంత్రి భూటాన్‌లో ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే విధంగా ప్రకటనలు చేశారు. పహల్గామ్ సంఘటన సమయంలో సౌదీ అరేబియాలో ఉన్న మోదీ తన పర్యటనను వెన్వెంటనే రద్దు చేసుకుని పాకిస్థాన్ గగన తలం నుంచి కాకుండా వేరే మార్గంలో ఇండియాకు తిరిగి వచ్చారు. ఆ తర్వాత బిహార్‌లోని మధుబనికి వెళ్లి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉగ్రవాదులు భూమిపై ఎక్కడ దాక్కున్నా భారత్ గుర్తించి, వెంటాడి హతమారుస్తుందని ప్రకటించారు. ఈ సారి దేశ రాజధానిలోనే ఉగ్రవాద ఘటన జరిగిన తర్వాత కూడా భూటాన్ పర్యటనకు మోదీ వెళ్లారు.

# మళ్లీ ఉగ్రవాద పంజా!



సరిగ్గా పదమూడేళ్ల తర్వాత దేశ రాజధాని నగరంపై ఉగ్రవాదం పంజా విసిరిన ఆనవాళ్లు కనబడుతున్నాయి. చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన సోమవారం నాటి ఘటనపై అధికారిక ప్రకటన వెలువడాల్సే ఉన్నా, దాని తీరుతెన్నులు గమనిస్తే అది ఆత్మాహుతి దాడే కావొచ్చనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ సైతం దీని వెనక కుట్ర

### ఉండొచ్చని చెప్పడం గమనించదగ్గది.

గత పక్షం రోజులుగా జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లలో పోలీసులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది ఉగ్రవాదుల్ని అరెస్టు చేసి, 2,913 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకోవటం... ఆ సంగతిని ప్రకటించిన కొన్ని గంటలకే ఢిల్లీ పేలుడు ఘటన సంభవించటం గమనిస్తే వీటిమధ్య పరస్పర సంబంధం ఉండొచ్చన్న అనుమానాలు బలపడుతున్నాయి. అరెస్టయిన ఉగ్రవాదుల్లో తమ సహచర వైద్యులు ముగ్గురున్న సంగతి తెలిశాక పోలీసుల చక్రబంధం నుంచి తప్పించుకుని పరారవుతూ కావాలని ఆత్మాహుతి దాడికి దిగారా, లేక మరో లక్ష్యాన్ని చేరుకోవటం కోసం వెళ్తుండగా అనుకోకుండా పేలుడు సంభవించిందా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 13కి చేరటం, గాయపడినవారిలో పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటం పేలుడు తీవ్రతను చాటుతోంది. తమ చర్యల ద్వారా సమాజంలో భయోత్పాతాన్ని సృష్టించటం, అందుకోసం జన సమ్మర్దం గల ప్రాంతాలను ఎంచుకోవటం ఉగ్రవాదుల అలవాటు. తమ మతిమాలిన చర్య వల్ల ఏ వర్గాలవారు బలవుతారు, ఎన్ని కుటుంబాలను విషాదంలో ముంచెత్తుతామన్న విచక్షణ ఉగ్రవాదుల కుండదు. వీరి ఉన్మాదానికి తోపుడు బళ్లు నడిపేవారు, ఆటో డ్రైవర్లు, పగలంతా రెక్కలు ముక్కలు చేసుకుని సొంతగూటికి చేరటం కోసం వెళ్తున్న సామాన్య పౌరులు, దగ్గర్లోని దుకాణదారులు బలయిపోయారు. పేలుడు తర్వాత ఎటుచూసినా చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలూ, తెగిపడిన కాళ్లూ చేతులూ కనబడ్డాయి. కొన్ని సెకన్ల క్రితం జీవంతో తొణికిసలాడిన మనుషులు ఛిద్రమైన శరీరాలతో ఆర్తనాదాలు చేస్తూ శోకించటం... కొందరు భయంతో పరుగులు పెట్టడం, అయినవారి జాడ కోసం మరికొందరు వెదుకులాడటం తలుచుకుంటేనే గగుర్పాటు కలిగించే భీతావహ దృశ్యం. ఏదైనా ఘటన జరిగినప్పుడు అది తమ పనేనని చెప్పుకోవటం అలవాటున్న ఉగ్రవాదులు 24 గంటలు గడిచినా కిమ్మనకపోవటం అయోమయాన్ని సృష్టించటానికే కావొచ్చనిపిస్తోంది. సాధారణంగా పేలుడు జరిగిన మూడు నాలుగు గంటల్లో ఘటన స్థలిలో లభ్యమయ్యేవాటి ఆధారంగా కారకుల విషయంలో దర్యాప్తు అధికారులు ప్రాథమిక నిర్ధారణకొస్తారు. కానీ ప్రస్తుత ఘటనలో కొంత సమయం తీసుకోకతప్పదని ఎన్ఐఏ భావించి ఉండొచ్చు. వాస్తవానికి మొదట్లో వాహనంలోని సీఎన్‌జీ ట్యాంక్ పేలివుండొచ్చనుకున్నా, ఆ వాహనం యజమాని పుల్వామా వాసిగా అర్ధరాత్రికి ధ్రువపడటం, క్రయవిక్రయాల సమయంలో తప్పుడు పత్రాలు దాఖలు చేశాడని తేలడం ఉగ్రవాద ప్రమేయాన్ని సూచిస్తోంది. కేంద్రం తీసుకున్న అనేక చర్యల పర్యవసానంగా ఉగ్రదాడులు దేశంలో గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ఢిల్లీలో 2012లో ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం దగ్గర జరిగిన పేలుడు ఘటన తర్వాత మరేదీ చోటుచేసుకోలేదు. 2008 నాటి ముంబై పేలుళ్ల ఘటన తర్వాత ఎన్ఐఏను ఏర్పర్చటం, నిఘా వ్యవస్థను పటిష్ఠపరచటం, అందుకోసం ప్రత్యేకంగా జాతీయ నిఘా గ్రిడ్(నేట్‌గ్రిడ్) రూపకల్పన, అక్రమ ద్రవ్య చలామణీ నిరోధక చట్టాన్నీ, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టాన్నీ మరింత కఠినతరం చేస్తూ సవరణలు తీసుకురావటం ఉగ్రవాదం నియంత్రణకు గణనీయంగా తోడ్పడ్డాయి. అయితే ఎక్కడో ఒకచోట ఏర్పడే చిన్నపాటి ఉదాసీనత అయినా భారీ మూల్యం చెల్లించక తప్పదని తాజా ఉదంతం రుజువు చేస్తోంది. అరెస్టయిన ఉగ్రవాదుల్ని ప్రశ్నించాక పాకిస్తాన్ ప్రమేయం కనబడటాన్ని బట్టి 'ఆపరేషన్ సిందూర్' తర్వాత కూడా అది తన వెనకటి గుణాన్ని విడనాడలేదని అర్థమవుతోంది. అన్ని స్థాయుల్లోనూ మరింత అప్రమత్తత అవసరమని ఢిల్లీ పేలుడు ఘటనైనా, ఉగ్రవాదుల అరెస్టులైనా వెల్లడిస్తున్నాయి.

# ఉప ఎన్నికలు మాకాడ వచ్చినా బాగుండు..!




నవంబర్ రెండవ తేదీ మధ్యాహ్నం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'ఇంటరాక్టివ్ సెషన్ విత్ కంటెస్టింగ్ క్యాండిడేట్స్ ఇన్ జూబ్లీహిల్స్ బైపోల్' అనే కార్యక్రమం ఉందని నుంచి ఆహ్వానం వచ్చింది. కానీ ఇంట్లో ఒక ముఖ్యమైన పని పడటంతో రాలేనని చెప్పాను. ఇంటి పని కోసం కూలీ కావలసి వచ్చి లేబర్ అడ్డకు పోయాను. ఉపాధ్యాయ హక్కుల సాధనలో కొత్త దిశ.. దశాబ్దం తర్వాత జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునరుద్ధరణ టోలిచౌకి అడ్డ కాడికి ఒకడు భుజం మీద తువాల ఏసుకొని వచ్చి నిలబడ్డడు. వెళ్లి అడిగితే, ఐదువందలు ఎక్కువిస్తే వస్తా అన్నాడు. సరే, పని జరగడం ముఖ్యం కాబట్టి, ఏమి వాదించకుండా, కార్లో ఎక్కించుకొని ఇంటి దిక్కుపోతూ పోతూ. 'నువ్వు పోలేదా ఎలక్షన్ మీటింగులకు' అని అడిగితే. 'మొన్న కాంగ్రెస్ వాళ్లకు, నిన్న బీఆర్ఎస్ వాల్లకు పోయిన, ఇయ్యాల బీజేపి ఓళ్లకు పోయేదుండే.. పోలేదు. అందరూ అటు పోయినారు కాబట్టి, ఒకైదువందలు ఎక్కువ వస్తాయని ఆశ పడి అడ్డ మీదికి వచ్చిన సర్' అన్నాడు. అతడి దిక్కు చూసి 'బాగ హుషార్ ఉన్నావ్ నువ్వు! వాళ్లు రోజుకు ఎంతిచ్చారు' అని అడిగితే. 'అక్కడ మనిషికి వెయ్యి రూపాయలు, ఎక్కడ మీటింగ్ ఉంటే ఆడికి వాళ్లే తీసుకొని పోతారు, చేతికో జెండా ఇచ్చి, మెడమీద ఒక కండువా వేసి, గట్టిగ అరవాలే అంటారు, మధ్య మధ్యల గట్టిగ సప్పట్లు కొట్టాలే, పులహోరతో పాటు, నీళ్లు పాకెట్లిస్తారు. ఈ ఎలక్షన్ పుణ్యమా అని అందరికీ పని దొరుకతుంది సార్, గిసొంటి ఎన్నికలు మళ్లా మళ్లా రావాలే సార్!" అన్నడు.

### ఆధునిక పోతన అందెశ్రీ

### గంటలోపే పరిష్కరించేశారు..

మర్నాడు మీటింగ్ ఎలా జరిగిందో తెలుసుకుందామని మిత్రునికి ఫోన్ చేస్తే.. నిన్న పొద్దున బీఆర్ఎస్ వాళ్ళు వచ్చి వెళ్లిన కాంగ్రెస్ వాళు ళ్ళ కూడా మా కమ్యూనిటీకి వచ్చి వెళ్ళినారు. ఎంతో కాలం నుండి మా అపార్ట్మెంట్స్‌కి సాంక్షన్ అయినంత సరిపడా నీరు ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఎన్ని దరఖాస్తులు ఇచ్చినా ఫలితం దక్కలేదని, అట్లనే మా కాంపౌండ్ ముందు ఉండవలసిన రోడ్ యూటర్న్, ఒక కిలోమీటర్ దూరంలో పెట్టి ఉండడం వల్ల అవస్థ పడు తున్నామని, సాయంత్రం ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు చెప్తే, కొద్ది సేపట్లోనే ఒక పెద్ద క్రేన్‌తో డివైడర్ దిమ్మెలను జరిపేసి, యుటర్న్ మా కమ్యూనిటీ ముందే ఏర్పాటు చేసేసారని, నీళ్ల సమస్య కూడా పరిష్కరించేశారని, ఈ ఉప ఎన్నిక పుణ్యమా అని ప్రభుత్వం అస్సలు పట్టిం చుకోని రెండు ముఖ్యమైన పనులను తక్షణమే పూర్తి చేసేసిందని నా మిత్రుడు అభిప్రాయపడ్డాడు. తర్వాత హుస్నాబాద్ నుండి చిన్నప్పటి దోస్తు.. పలకరించాడు. అతనికి, షేక్ పేట్‌లో మూసేసిన యుటర్న్‌ని అధికార పార్టీ కొన్ని గంటల్లోనే ఓపెన్ చేసేస్తే, ఆ అపార్ట్మెంట్ ఓటర్లు, ఒక పార్టీ నుండి ఇంకో పార్టీ దిక్కు ఎట్ల యుటర్న్ తీసుకున్నరో వివరించాను. 'అప్పట్లో మునుగోడులో ఉప ఎన్నిక వచ్చి నప్పుడు కూడా, ఒక్క వారంలోనే మొత్తం నియోజకవర్గంలో అన్ని రోడ్లు, అభివృద్ధి పనులు చకచకా జరిగిపోయాయని, అలాగే, మన హుస్నాబాద్‌లో కూడా ఉపఎన్నిక వస్తే బాగుండు కదా..! రూపు రేఖలు మారిపోయేవి!' అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచినాడు.

న్యూయార్క్‌లో కొత్త చరిత్ర.. పెట్టుబడిదారీ సమాజంలో సామ్యవాద గళం

బైపోల్స్ వస్తేనే పనులు జరుగుతాయ్..

నిజమే కదా.. ఇలాంటి ఉప ఎన్నికలన్నా వస్తే, ముఖ్యమంత్రితో సహా అన్ని శాఖల మంత్రులు మన వీధుల్లోనే కనపడుతారు, వాళ్లే వచ్చి మనల్ని కలుస్తారు. అట్ల కాకుంటే పీఏల రుబాబు, గన్‌మ్యాన్ల అడ్డుకునుడు, ఫుల్లు బిజీ ఉన్నామని బిల్డ్‌అప్‌లు, ఓపిక నశించే వరకు మన చెక్కర్లు, రేపు రా మాపు రా.. అనుకుంట వాయిదాల మీద వాయిదాలు.. కలిసినప్పుడు అన్నింటికీ పేరుకే ఓకేలు, కానీ పనులు అవ్వకుండా అడుగడుగున పేచీలు.. ఎన్నెన్ని తిప్పలు! ఇప్పుడు అవసరం వాళ్లది, మన ఓటే వాళ్లకు జీవం. ఎంత డబ్బైనా గుమ్మరించి, గెలిచి బైటపడితే చాలు.! అనే భావన. 'ఒక్కసారి పెట్టిన పెట్టుబడికి, పుష్కలంగా ఐదేండ్ల పంట' లెక్క ఉంటుంది వీళ్ల వ్యవహారం! వ్యాపారం!

మట్టి పరిమళం కవిత్వానికి రూపం..

ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడూ దొరకరు!

ఎన్నికలు, ఇలాంటి ఉపఎన్నికలు వస్తే గాని మంత్రులు మన వీధుల్లోకి, మన గడపల వద్దకు రారు. కాబట్టి ఇలాంటి ఉప ఎన్నికలు మళ్లీ –మళ్లీ రావాలి. పనులు పెండింగ్ పడి, అధికారులు అస్సలు పట్టించుకోని చోట, ఉప ఎన్నిక తొందరగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇలా ఉప ఎన్నికల పుణ్యాన అందుబాటులోకి వచ్చిన నాయ కులతో పాటు ప్రచారానికి తిరగడమో, ఇచ్చింది తీసుకో వడమో, చెప్పే సోది వినడమో, కాకుండా.. నా మిత్రుడు ఉండే 'సత్య మాగ్నస్' కమ్యూనిటీ వాళ్ల లాగ మనం చెప్పులరగ తిరిగినా, కానీ పనులను, నిలదీసి చేయించుకోవాలి, లేకపోతే మల్లా వాళ్లు దొరకరు. దొరికినా మనల్ని దేకరు. కాబట్టి గిసొంటి ఉపఎన్నికలు ఊకే ఊకే రావలసిందే, అనిపిస్తుంది.

ఎన్నికలొస్తేనే పని దొరుకుతోందంటే..?

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న కూలీలకు పని దొరినట్లు మావద్ద కూడా ఎన్నికలొచ్చి మాకు కూడా పని దొరికితే బాగుండేదని మిగతా నియోజకవర్గాలలో ఉన్న కూలీల ఆవేదన. ఓట్లు వేసే రోజు రానే వచ్చింది. అన్ని పార్టీల లోకల్ ఇంచార్జిలు బస్తీవాసులకు డబ్బులు పుష్కలంగా పంచేశారు. ఈ సందర్భంలో పెండింగ్ పడ్డ పనులను ఎలా వేగవంతంగా జరిపించారో, అంతే బాధ్యతతో ఉపఎన్నికలు లేకున్నా కూడా, అదే రీతిలో, అంతే బాధ్యతతో విధులను ప్రభుత్వం నిర్వహిస్తే ఎంత బాగుండునో అని భావిస్తున్నారు నాలాంటి ఆశాజీవులు!

# ఎన్నికలు ముందే వస్తే బాగుండు'



తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముందే వస్తే బాగుండుననే మాటలు ఇటీవల తరచూ వినవస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఎన్నికలు ఐదేండ్లకోసారి అయినందున తిరిగి జరగవలసింది 2028 నవంబర్‌లో. అనగా మరొక మూడేండ్లకు. రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కాగా, మరుసటి ఎన్నికలు ముందే వస్తే బాగుండుననే మాట ప్రజల నుంచి మొదట సుమారు ఏడాదిన్నర పాటు వినరాలేదు. కాంగ్రెస్ పరిపాలనను గమనించటం, ఆశనిరాశలు, సాధారణ ధోరణిలో విమర్శించటం ఆ విమర్శలు క్రమంగా పెరగటంగా సాగింది. ఈ ప్రభుత్వం పోయి తిరిగి కేసీఆర్ వస్తే బాగుండుననే మాటలు ఆ తర్వాత నుంచి మెల్లగా మొదలై ఈసరికి క్రమంగా ఎక్కువవుతున్నాయి. ఇది అసాధారణ స్థితి. అధికారం కోసం ప్రయత్నించే పార్టీలు ఎన్నికలలో హామీలివ్వటం సహజం. అందులో కొంత అతిశయోక్తులు కూడా సహజం. తమ జీవితంలో అనేక ఎన్నికలను చూసిన ప్రజలకు ఈ రెండూ అనుభవంలోనివే. అందువల్ల హామీలలో అతిశయోక్తులను, వాటి అమలులో వైఫల్యాలను ఒకమేర వరకు పట్టించుకోరు. కొన్నింటికి సంబంధించి, ఇంకా సమయం ఉంది గదా చూద్దాములెమ్మనుకుంటారు. అది ప్రజలకు ఉండే ఉదార స్వభావం. కానీ, ఏదైనా పరిమితులు దాటినప్పుడు వారి దృష్టి మరొక విధంగా ఉంటుంది. ఆ విధంగా, ప్రస్తుత ప్రభుత్వానికి ఏడాదిన్నర గడిచేసరికి ఆ పరిమితి పూర్తిగా మించిపోయినట్టు అర్థమవుతున్నది. కనుకనే, ఎన్నికలు ముందుగానే వస్తే బాగుండుననే మాటలు అప్పటినుంచి నెమ్మదిగా మొదలై, ఇప్పుడు రెండేండ్లు కావస్తున్న సమయానికి తరచుగా వినవస్తున్నాయి. వాస్తవానికి ఏడాదిన్నర పాటు వేచి ఉండటం కూడా ఎక్కువే. ఎందుకంటే, గత ఎన్నికల సమయంలో తమ ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ పార్టీ స్వయంగా పెట్టుకున్న గడువు కేవలం 100 రోజులు. అనగా 3 మాసాల 10 రోజులు. హామీలలోని అతి ముఖ్యమైన వాటిలోని ఒక్కటైన రైతు రుణమాఫీకి అసలు గడువనేది లేదు. అధికారం స్వీకరించిన వెంటనే ఆ పని చేస్తామన్నారు. కొన్నింటికి మొదటి శాసనసభా సమావేశాలలోనే చట్టం చేస్తామన్నారు. అందుకు, గ్యారెంటీల వంద రోజులకు ఏడాదిన్నర చాలా చాలా ఎక్కువ. అయినప్పటికీ, 'వంద రోజులంటే వందేనా. ఆరు నెలలన్నా ఓపిక పట్టలేరా. ఏడాది సమయమైనా ఇవ్వరా' అనే మాటలు ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల వరకు వినవచ్చాయి. ప్రజల విషయానికి వస్తే, కొందరు 100 రోజుల గడువు తీరిన కొద్దివారాల నుంచి విమర్శలు చేయగా, ఆ విమర్శకుల సంఖ్య ఆరు నెలలు, ఏడాది, ఒకటి రెండు పంట కాలాలు గడుస్తున్న కొద్దీ పెరగసాగింది. ఏడాది దాటినకొద్దీ ఒకదానికొకటి తోడు కాసాగాయి. హామీల అమలు పట్ల ఆయా వర్గాలలో ఆశలు చచ్చిపోవటం ఒకవైపు ఏవో సాకులతో పేదల ఇండ్ల కూల్చివేతలు, భూముల ఆక్రమణలు, నిరసించిన పేదలపై అణచివేతలు మరొకవైపు, రకరకాల పరిపాలనా వైఫల్యాలు, పైనుంచి కిందివరకు పెచ్చరిల్లసాగిన అవినీతి ఇంకొక వైపు, ప్రశ్నించే ప్రతిపక్షాలపై ఎదురుదాడులు, దొంగ కేసులు, ఎన్నికలలో కాంగ్రెస్‌కు ప్రచారాలు చేసి తమను నమ్మించి ఇప్పుడు నమ్మక ద్రోహాలపై నోరు విప్పని మేధావి గణాలు, తమ బాధ్యతల నుంచి తప్పించుకునేందుకు గత ప్రభుత్వంపైన, కేంద్రంపైన నెపాన్ని నెట్టివేసే ధోరణి, ముఖ్యమంత్రితో పాటు కొందరు ఇతర మంత్రులూ పార్టీ నాయకుల నోటి దురుసుతనం వంటివన్నీ కలిసి ప్రజల సహనాన్ని నశింపజేశాయి. ఏడాది గడిచినప్పటి నుంచి ఇది వేగంగా జరగసాగింది. ఇదంతా ఒక పరిణామక్రమం అన్నమాట. అకస్మాత్తుగానో, ఎవరైనా బోధనలు చేస్తేనో జరిగింది కాదు. పైగా, తమ సొంత అనుభవాలను, అవగాహనను పరిగణనలోకి తీసుకొని ఒక అభిప్రాయానికి రాగల సామాన్య ప్రజలు, పైన అనుకున్నట్టు తగినంత ఉదార స్వభావం కూడా కలవారు, అకస్మాత్తుగానో, ఇంకెవరైనా చెప్తేనో ఇటువంటి ముఖ్యమైన విషయాలలో ఒక అభిప్రాయానికి రారు. ఈ పరిణామక్రమంలో తిరిగి గమనించవలసిన అంశాలు మూడున్నాయి. ఒకటి, ప్రభుత్వం పట్ల అసంతృప్తి గ్రామాలలో, పట్టణాలలో, అన్నివర్గాలలో కూడా కన్పిస్తుండటం. గత ఎన్నికలలో హైదరాబాద్ నగరవాసులు బీఆర్ఎస్‌ను పూర్తిగా బలపరచగా, కాంగ్రెస్ రెండేండ్ల పాలనను చూసి ఇప్పటికీ తమ అభిప్రాయాన్ని మార్చుకోలేదు. కాంగ్రెస్ పట్ల వారి వ్యతిరేకత పెరిగినట్టు తోస్తున్నది. గ్రామీణులకు సంబంధించి, కాంగ్రెస్ విపరీతమైన హామీలతో ఆకర్షితులైన ఆ ప్రజలలో అదంతా వట్టి మోసమని అర్థమై గత అభిప్రాయాన్ని ఏడాది గడిచేసరికి మార్చుకోవటం మొదలైంది. గమనించవలసిన మూడు అంశాలలో ఒకటి ఇది కాగా, వివిధ కారణాల వల్ల కాంగ్రెస్‌కు మద్దతుదారులైన వారు కూడా జరుగుతున్నది చూసి, ప్రభుత్వాన్ని సమర్థించలేని ఇబ్బందికి గురయ్యే పరిస్థితి రావటం రెండవది. వారు మొదటి ఏడాది కాలం ఏదో చెప్పి సమర్థించినా, ఆ తర్వాత నుంచి వారి వాదనలో, స్వరంలో బలహీనత కనిపించసాగింది. ఇంకా చెప్పాలంటే తాము సైతం నిరసన భావాలకు రావటం మొదలైంది. కాకపోతే, ఆ మాట బహిరంగంగా అనలేరు. జనాంతికంగా పలకరిస్తే తమ బాధ వెళ్లబోసుకుంటారు. ఇక మూడవ మార్పు ఏవో కారణాలతో కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరించిన మేధావులు, ఎటూ ఉండని తటస్థ ప్రజా వర్గాలకు సంబంధించినది. ఇందులో మేధావుల పరిస్థితి, ఈ ఏడాది రెండేండ్ల పరిస్థితిని గమనించి, గొంతులో వెలక్కాయ సామెత వలె తయారైంది. ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడే నిజాయితీ కలగటం లేదు, సాహసం రావటం లేదు. మాట్లాడకపోతే ప్రజలు ఎత్తిచూపటం, తమను నిలదీయటం మరొకవైపు మొదలైంది. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలకు గత ప్రభుత్వాన్ని నిందించే ఉపాయాన్ని ప్రభుత్వం వలెనే వీరు కూడా కొంతకాలం అనుసరించారు. కానీ అది ప్రజల దృష్టిలో చెల్లుబాటు కావటం లేదని అర్థమైనట్టున్నది. దానితో, ఆ బృందంలోని కొందరు, తమ పరువు కాపాడుకునేందుకా అన్నట్టు నంగి నంగి మాటలు ఎప్పుడైనా మాట్లాడుతున్నారు. ఎక్కువ మంది ఇప్పటికీ మౌనం వహించటమో, ప్రభుత్వానికి మచ్చిక కావటమో చేస్తున్నారు. చివరగా, కమ్యూనిస్టుల విషయం మాట్లాడుకోవాలో లేదో స్పష్టత రావటం లేదు. పోయిన ఎన్నికలప్పుడు వారిద్దరి వైఖరిని నిర్ణయించింది పెద్ద పార్టీలు దయతో చేసే సీట్ల ప్రదానం మాత్రమేనని తెలిసిందే. ఆ ప్రదానాన్ని స్వీకరించి తద్వారా సోషలిజం సాధనకు పాటుపడుతున్న ఒక పార్టీ, 'మిత్ర ధర్మాన్ని' పాటించి, ప్రజలకు ఏమి జరుగుతున్నది, జరగటం లేదు అనేదానితో నిమిత్తం లేకుండా అధికార పక్షం పట్ల 'మిత్ర విధేయత'ను అనుసరిస్తున్నది. 'సీట్ల ప్రదానం' కుదరని పార్టీ స్పష్టమైన రీతిలో ఏమి చేయాలన్నది తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూ, ప్రజల పక్షాన ప్రభుత్వంతో గాలి యుద్ధాలు మాత్రం చేస్తున్నది. 'బీజేపీని ఓడించటం కోసం' అనే సిగ్గుబిళ్లను కట్టుకొని

# అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్




(అక్షర విజేత) : మైలవరం విజయవాడ రూరల్ రిపోర్టర్ ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామము లో శ్రీనివాసనగర కాలనీలో అంతర్గత సిమెంటు రహదారులు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణమునకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. వీటి నిర్మాణానికి అంచనా విలువ: రూ.79.90 లక్షలు కాగా, మండల పరిషత్తు నిధులు రూ.71.90 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ. 8.00 లక్షలు వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా గొల్లపూడిలో ఎన్. ఎస్. ఎస్ కాలనీలో సిమెంట్ కాంక్రీటు డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణమునకు ఎంపీపీ 15వ ఆర్థికసంఘం నిధులు రూ.43.50 లక్షలతో శంఖుస్థావన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఎన్డీఏ కూటమి కార్యకర్తలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపవరంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్.




గణపవరం (అక్షర విజేత) : చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని గణపవరంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని పల్నాడు జిల్లా ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు,తోట రాజా రమేష్, చైర్మన్ షేక్ కరిముల్లా తదితర ప్రజాప్రతినిధులు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పత్తి నాణ్యత, తూకా ప్రమాణాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. రైతులకు నష్టం లేకుండా నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. పత్తి రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు మేలుచేసే విధానాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా టీడీపీ కమిటీల ప్రమాణస్వీకారం



(అక్షర విజేత) : మైలవరం విజయవాడ రూరల్ రిపోర్టర్ ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు,మైలవరం నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణస్వీకార మహోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆధ్వర్యంలో జి.కొండూరు మండలంలోని చెవుటూరు శివార్లలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ సభ్యులు పాల్గొన్నారు. దీంతో ఈ ప్రాంతం పసుపుమయంగా మారింది.పార్టీ పునర్నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్తిగా పండుగ వాతావరణంలో జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదుతో పాటు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, నూర్ భాషా, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, మైలవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ధారునాయక్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీలు, అనుబంధ సంఘాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. కేకులు కట్ చేశారు. వారిని ఘనంగా సత్కరించారు. అన్ని మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ కృషిని, తెదేపా జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబునాయుడు, తెదేపా జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పార్టీని నడిపిస్తున్న వైనాన్ని వివరించారు. పార్టీలో అందరం నడుచుకుంటూ, ఏకతాటిపై నిలిచి టీడీపీని మరింత శక్తివంతంగా మార్చి ఏపీ సమగ్రాభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.

# రామాయణం రుక్మిణమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ,గ్రంది ఆంజనేయులు ..




చిలకలూరిపేట (అక్షర విజేత) : చిలకలూరిపేట పట్టణ ప్రముఖులు ఆవుల పోతురాజు పెద్ద కుమార్తె రామాయణం రుక్మిణమ్మ నిన్న స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకొని చిలకలూరిపేట పట్టణంలోని గాంధీపేట నందు గల వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ,గ్రంది ఆంజనేయులు ...

# మైలవరం లో ఏక్తార్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత




(అక్షర విజేత) : మైలవరం విజయవాడ రూరల్ రిపోర్టర్ ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మైలవరంలో నిర్వహించిన ఏక్తా ర్యాలీలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం పాల్గొన్నారు.మైలవరం పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నిర్వహించిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. భారత చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు అనగానే ధృడమైన సంకల్పం, అంచెంచల నాయకత్వం, దేశ ఐక్యతకు ప్రాణవార్పించిన వ్యక్తిత్వం గుర్తుకొస్తాయని తెలియజేశారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా విడివిడిగా ఉన్న అనేక సంస్థానాలను భారతదేశంలో కలపటం వలన భారతదేశ సమైక్యతను కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని భారత్ ఏక్తా దివస్ గా జరుపుకుంటారు అని తెలియజేసి, భారతీయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగరంలో జన సునామీని తలపించిన వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం

ఎటు చూసిన జనం, క్రిక్కిరిసిన విఆర్సీ సెంటర్...

నిరసన హోరుతో మార్మోగిన నెల్లూరు నగరం

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నెల్లూరు నగర నియోజకవర్గం లో ఎగసిన ఉద్యమ పోరు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో దిగ్విజయంగా సాగిన నిరసన ర్యాలీ.

భారీగా తరలివచ్చి నిరసన తెలియజేసిన విద్యార్థి, యువజన విభాగం నేతలు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వరకు మారుమోగిన నినాదాలు.




(అక్షర విజేత) :నెల్లూరు బ్యూరో : నెల్లూరు విఆర్సీ సెంటర్ లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమం దిగ్విజయంగా సాగింది.ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలతో పాటుగా యువజన, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విఆర్సీ కూడలి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ.. కలెక్టరేట్ వరకు జన ప్రభంజనంలా సాగింది.మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన విద్యార్థి విభాగాల నేతల చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మారుమోగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ ని కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకునేలా ప్రభుత్వానికి తమ అభ్యర్థనను తెలియజేయాలని కోరుతూ మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభం అయ్యేవరకు కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే వై సి పి ప్రభుత్వంలో ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు.అయా కళాశాలలకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకువచ్చి ప్రారంభించే క్రమంలో మూడు దశల్లో పూర్తి చేసి ప్రజలకు అందించాలని నిర్ణయించారని అన్నారు.అందులో భాగంగా మొదటి దశలో కళాశాలలు పూర్తిచేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన కళాశాలలను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఈరోజు అవేమీ పట్టవు అన్నట్టుగా ప్రైవేటు వ్యక్తులకు ఆ కళాశాలలను అప్పగించడం దుర్మార్గమన్నారు.చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కళాశాలలన్నిటిని వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు అప్పనంగా కారు చౌకగా కట్టబెట్టారని మండిపడ్డారు.ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేస్తున్నారని అన్నారు.మీవెంట మేముంటాం ఇది మా పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని ప్రభుత్వ వైద్యం పేదలహక్కని వారు ముందుకు రావడం చూస్తుంటే ఈ ఉద్యమానికి ఎంత బలం చేకూరుతుందో అర్థం అవుతుందన్నారు.అందులో భాగంగా ఈరోజు 175 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు చేపట్టి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకునే దిశగా అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.ఈ రోజు నెల్లూరు నగర నియోజకవర్గంలో జరిగిన ఉద్యమ పోరు కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలియజేయడం చూస్తుంటే ప్రజల్లో ఈ ఉద్యమానికి లభిస్తున్న స్పందన అర్థమవుతుందన్నారు.రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం... ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశయం : ప్రత్తిపాటి




పల్నాడు జిల్లా చిలకలూరిపేట (అక్షర విజేత) :పట్టణంలోని 207 పేద కుటుంబాలకు గృహ మంజూరు పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. : ప్రత్తిపాటి. జనవరి నాటికి నియోజకవర్గంలో 1148 ఇళ్లను పేదలకు అందించబోతున్నాం : ప్రత్తిపాటి. లి గత పాలకులు పేదల జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారు : ప్రత్తిపాటి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తైతే జిల్లాలో 11,200 పూర్తయ్యాయి : కలెక్టర్ కృతికా శుక్లా కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి అర్హులైన పేదకుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి. అందరికీ ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని, పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ఆయన జీవితాశయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి పట్టణంలోని 207 పేద కుటుంబాలకు బుధవారం ఆయన ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందించారు. ఒక కుటుంబంతో కలిసి కొత్తగానిర్మించిన ఇంట్లోకి గృహ ప్రవేశం చేసిన ప్రత్తిపాటి.. కలెక్టర్ తో కలిసి ఆ ఇంట్లో దీపం వెలిగించి, లబ్ధిదారుల్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

### జనవరి నాటికి పేదలకు 1148 ఇళ్లు అందిస్తాం..

పేదల సొంతింటి కలని కూటమిప్రభుత్వం కేవలం 17నెలల్లో నిజం చేసిందని, నేడు రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు జరగడం దేశమే గర్వించాల్సిన అంశమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 207 కుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇళ్లను సకాలంలో నిర్మించి నివాసముంటేనే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందన్నారు. జనవరినాటికి నియోజకవర్గంలో మరో 1148 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పేదకుటుంబాలకు అందించాలనే బృహత్తర లక్ష్యంతో ఉన్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునేవారికి కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు అందిస్తోందని, ఆసొమ్ము లబ్ధిదారులు తిరిగి చెల్లించే పనిలేదన్నారు. అలానే ఇంటినిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే అందిస్తోందని, ఉచిత ఇసుక విధానంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగం కూడా బలోపేతమవుతుందన్నారు. స్థలం లేనివారికి ప్రభుత్వం త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని, పట్టణాల్లోని పేదలకు 2 సెంట్లు, గ్రామీణప్రాంతాల్లోని వారికి 3 సెంట్ల ఉచిత స్థలం అందిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. పేదల గృహసముదాయాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కూటమిప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇళ్ల లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాసాల్లో హాయిగా జీవించవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందడంతో పాటు.. సకాలంలో వారి సొంతింటి కలలు నిజమవుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

### పేదల జీవితాశయంతో వ్యాపారం చేసి, తమ ఖజానా నింపుకున్న ఘనులు వైసీపీనేతలు

పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అంతులేని అవినీతికి పాల్పడ్డారని, వారి జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసానికి పనికిరాని స్థలాలిచ్చి పేదల జీవితాలతో ఆటలాడి, తమ జేబులు నింపుకున్న ఘనత వైసీపీనేతలకు దక్కుతుందన్నారు.

### పేదలు తమకు మంజూరైన ఇళ్లనిర్మాణం పూర్తిచేస్తేనే మరలా ఇళ్లు కేటాయిస్తారు: కలెక్టర్

ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో వెంటనే నిర్మించుకోవాలని, నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించి ఇళ్లు నిర్మించుకుంటేనే ప్రభుత్వాలు అందించే ఆర్థికసాయం సకాలంలో అందుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రతి కుటుంబం తమకు మంజూరు చేసిన ఇళ్లను త్వరగా పూర్తిచేస్తేనే, మరలా అర్హులైన వారికి ప్రభుత్వాల నుంచి ఇళ్లు కేటాయింపు జరుగుతుందన్నారు. నేడు పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి 3 లక్షల సామూహిక గృహప్రవేశాలు జరిపించారని, ఆ క్రమంలో పల్నాడు జిల్లాలో కూటమిప్రభుత్వం వచ్చాక 11,200 ఇళ్లనిర్మాణం పూర్తైందని, చిలకలూరిపేట నియోజకవర్గంలో 1418 పూర్తయినట్టు కలెక్టర్ వివరించారు. మొంథా తుపాన్ ప్రభావం నుంచి ప్రజల్ని కాపాడటంలో యంత్రాంగం, ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇక్కడ జాయింట్ కలెక్టర్ గా పనిచేశానని, అప్పటికీ, ఇప్పటికీ అభివృద్ధిలో జిల్లాలో, నియోజకవర్గంలో చాలా మంచి మార్పు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, డి.ఈ అబ్దుల్ రహీమ్, హౌసింగ్ బోర్డు పిడి బందారు శివలింగం, ఏఈ విజయ్ కుమార్, , ఏఈ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉవ్వెత్తున ఉద్యమం

భావితరాల భవిష్యత్తుకి అండగా నిలుద్దాం




మంగళగిరి (అక్షర విజేత) : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం దారుణమని- ఇంచార్జ్ వేమారెడ్డి కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకతను చూసి ప్రభుత్వం వెనక్కి తగ్గాలి- ఎమ్మెల్సీ హనుమంతరావు పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేయడానికి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం-చిల్లపల్లి మోహన్ రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గంలో కళాశాల ప్రైవేట్ వ్యతిరేకంగా నిరసన ర్యాలీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి దొంతి



రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు పాల్గొన్నారు. మంగళగిరి నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో మిద్దె సెంటర్ మీదుగా మెయిన్ బజార్ నుండి గాలిగోపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు అక్కడి నుండి నడుచుకుంటూ నిరసన ర్యాలీ చేపట్టారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళల ఆధ్వర్యంలో గౌతమ్ బుద్ధ రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం మీడియాతో ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో ప్రైవేటు సంస్థలకు అప్పగించాలనే నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు.సుమారుగా రూ.600 కోట్ల నిధులతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టి వైద్య భవనం నిర్మాణం జరుపుకోనగా ఇప్పుడు దాన్ని పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేయడానికి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం అని దాన్ని ప్రజలు అందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజల తరపున మరల ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ. ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకరిస్తున్నారు దీనిని అర్థం చేసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణ వెనక్కి తీసుకోవాలని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని అంతేతప్ప వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెడితే మధ్య పేద తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు మాట్లాడుతూ. ప్రజలకి ఉపయోగపడే పనులు చేయాలి అంతే తప్ప ప్రజలను మోసం చేసి ఇబ్బందులు గురి చేసే ప్రైవేటీకరణ విధానం కరెక్ట్ కాదని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే చేయాలని ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురి చేయకూడదని కళాశాల ప్రైవేటీకరణకు పూర్తిగా ప్రజలు వ్యతిరేకం తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మంగళగిరి మండల రూరల్ అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుర ఎలీషా, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిపోయిన శివ గోపయ్య, నియోజవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్, నియోజవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు పులగం సందీప్ రెడ్డి, మంగళగిరి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపికృష్ణ, మంగళగిరి మండల యువజన విభాగ అధ్యక్షులు కొండమడుగుల గోపి రెడ్డి,మంగళగిరి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఐటీ శాఖ అధ్యక్షురాలు తమ్మిశెట్టి గౌతమి,నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షులు చిలువూరి ఫిలోమిన, మంగళగిరి పట్టణ మహిళ అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా ఉపాధ్యక్షులు పచ్చల రత్నకుమారి జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి వివిధ విభాగ అధ్యక్షులు 42 గ్రామాల అధ్యక్షులు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు కార్యకర్తల అభిమానులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి పై అవగాహన సదస్సు లో పాల్గొన్న

## ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామమతీర్థం అమ్రేష్




మంత్రాలయం (అక్షర విజేత) : బహుజన సమైఖ్య సమితి ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం స్థానిక వెలుగు కార్యాలయం నందు మంత్రాలయం నియోజకవర్గ సమస్యలు అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అన్నారు, ఈ ప్రాంతానికి ఎపి విభజన చట్టం హామీ ప్రకారం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి లిలఆర్డీఎస్, గుండ్రేవుల, బసుల దొడ్డి, పులికనుమా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నారు, మంత్రాలయంలో గురు రాఘవేంద్ర స్వామి భక్తుల నిమిత్తం, కర్నూలు జిల్లాలో ఉండబడే పారిశ్రామికవేత్తలు, ప్రజలు అవసరాల నిమిత్తం విమానాశ్రయం , కోసగీ లో జూనియర్ కళాశాలలు, ఇండోర్ స్టేడియం, కౌతాలం మండలంలో కేజీబీవీ పాఠశాలలు పెద్ద కడుబురు మండలంలో ఫ్లోరైడ్ సమస్య, అదేవిధంగా అన్ని మండలాల్లో నెలకొన్న ఇన్నర్ రోడ్లు, కరెంటు తీగలు, రైతు సమస్యల పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకొని మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు, మన తాలూకా అభివృద్ధికై నియోజకవర్గంలో ఉండబడే మనమందరం భాగస్వామ్యమై ప్రజా మేలుకొలుపులు ద్వారా ప్రభుత్వాలు దృష్టికి తీసుకొని వెళ్లి సాధించుకుందామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రాజశేఖర్ అన్ని గ్రామాల సిసిలు , మరియు విలేజ్ బుక్ కీపర్స్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కేవో మల్లవరం గ్రామం ...





కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ తుని మండలం కే ఓ మల్లవరం గ్రామం పిల్లలు పెద్దలు చుట్టాలతో చుట్టుపక్కల నుండి వచ్చిన భక్తులతో ఎప్పుడెప్పుడా అని పండగ కోసం ఎదురుచూస్తున్నా విదేశాల నుండి వస్తున్న ఎన్నారైలు తో కే ఓ మల్లవర గ్రామం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ చీటికమ్మ తల్లి వారి పండగ నాలుగు నెలలకు ముందే జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన ఆగస్టు 15 నాడు జండా వందన కార్యక్రమంలో గ్రామ పెద్దలంతా ఒకటై నిర్ణయించుకుని కులమత తారతమ్యము లేకుండా అన్ని వర్గాల వారు నిర్ణయం మేరకు ఆ రోజే అమ్మవారి పండగ తేదీని నిర్ణయిస్తామని గ్రామ పెద్ద విద్యావేత్త చిటికెల శ్రీనివాస్ తెలిపారు. అమ్మవారిని ఊర్లో నిలిపినప్పటినుండి ప్రతిరోజు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలతో జరుపుతామని కార్తీకమాసంలో వచ్చు నాగుల చవితి తరువాత మంగళవారం ఈ పండగ జరుపుకుంటామని ఈ పండగకు దేశ విదేశాల నుండి ఎంతోమంది మా బంధువులు ఈ పండగకు వస్తారని తుని నియోజకవర్గ సీనియర్ నాయకులు యనమల రాజేష్, చింతమనీయుడు అబ్బాయి, యనమల లక్ష్మణరావు మొదలగువారు అమ్మవారిని దర్శించుకుని కేంద్ర ప్రసాదాలు స్వీకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్రామంలో గల యువత పండగ రోజు జరిపే అన్ని కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తారని అనకాపల్లి కాకినాడ జట్లు కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు ప్రధానం చేశారు పండగ రోజు పౌరాణిక, సాంఘిక, బుర్రకథ, హరికథ, దాండియా, డూప్ సినీ యాక్టర్ ల పాత్రలు, శక్తి వేషాలు, కోలాటాలు, మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో రంగురంగుల బాలసంచాలతో భక్తులకు కనువిందు జరిగే విధంగా వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పోలీస్ శాఖ వారు ఎటువంటి అల్లర్లు జరగకుండా విధులు నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు అని తెలిపారు.

## కోటనందూరు నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం...



కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం నాన్ భవిత కేంద్రం కోటనందూరు నందు ఫిజియోథెరపీ అవసరమగు పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంప్ బుధవారం నిర్వహించడం జరిగింది. పిల్లలు అవసరాలకు అనుగుణంగా పలు రకాల వ్యాయామాలు ఫిజియోథెరపీస్ట్ డా. టీఎన్ఎస్ సోమేశ్వర రావు చేయించారు.. ఈ క్యాంప్ ను మండల విద్యాశాఖఅధికారి -2 ఎం వి. రామశేఖర్ విజిట్ చేసారు .మండలంలో ఫిజియోథెరపీ అవసరమగు పిల్లలు అందరూ ఈ క్యాంప్ ను సద్వినియోగ%శీ% చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులను ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ-2 ఎం వి ఆర్ శేఖర్ , సి ఆర్ పి.శేఖర్ , ఐ ఈ ఆర్ పి లు ఎం. నాగ గోవింద్,ఆర్. నారాయణ రావు, ఆయా,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



గంపలగూడెం **(అక్షర విజేత):** గంపలగూడెం మార్కెట్ యార్డు నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి. శ్రీనివాసరావు అనంతరం మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉండేందుకు ,మంచి గిట్టు బాటు ధరకు కొనుగోలు చేసేలా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, తేమ తక్కువగా ఉండేలా చూసుకోవాలని ,అందరికీ అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఉండటం వలన రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో తిరువూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగళ్ల. లక్ష్మీ అనిత, తాసిల్దార్ రాజకుమారి ,గ్రామ సర్పంచ్ కోట .పుల్లమ్మ ,తెలుగుదేశం నాయకులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**(అక్షర విజేత):** గోపాలపట్నం:: గోపాలపట్నం ప్రశాంత్ నగర్లో వెలసిన శ్రీ శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవం తేది 27 నవంబర్ న జరగనున్న నేపథ్యంలో గోడ పత్రికను స్థానిక ఎమ్మెల్యే గణబాబు నివాసం లో ఆలయపెద్దలు కమిటి సభ్యులు సమక్షంలో బుధవారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి షష్టి మహోత్సవం ప్రతీ సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించబడునని కావున భక్తులు ఆరోజు స్వామి వారిని దర్శించుకొని తరించాలని కోరారు, కార్యక్రమంలో బుద్ద శివాజీ,దాడి వెంకట రమేష్,గంద్రెడ్డి పెదబాబు,అయితంశెట్టి కోటి,చందన గాంది,నారిపిన్ని సత్తిరాజు, మూర్తి పట్నాయక్,దాడి రమేష్ నాయుడు,బొడ్డేటి విజయ్, బంగారు తులసి రామ్, గువ్వా భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ములగాడ మండల రెవెన్యూ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పణ



గాజువాక/విశాఖపట్నం: **(అక్షర విజేత):** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ శాసన సభ్యులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ , మాజీ శాసన సభ్యులు, పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య , కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి ములగాడ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య హక్కులను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు రంగానికి అప్పగించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

## యడవల్లిలో ఏపీఎండిసి భూముల పరిశీలన చేసిన కలెక్టర్ కృతిక శుక్లా..



య దవల్లి **(అక్షర విజేత):** చిలకలూరిపేట మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు కేటాయించిన భూములను బుధవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పరిశీలించారు.ఈ పరిశీలనకార్యక్రమంలో చిలకలూరిపేట మండల తహసీల్దార్ షేక్ హుస్సేన్,ఆర్డీవో హేమలతతో పాటు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.భూసంబంధిత రికార్డులు, కేటాయించిన సర్వే నంబర్లు, భూముల ప్రస్తుత స్థితి వంటి అంశాలను కలెక్టర్ సమీక్షించారు.భూమి వినియోగంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్శన సందర్భంగా కలెక్టర్ భూముల పరిరక్షణ, రికార్డుల అప్‌డేట్, భూసేకరణ సంబంధిత అంశాలపై సూచనలు జారీ చేసినట్లు సమాచారం.

## విశాఖ పశ్చిమం లో పలు కమిటీల ప్రమాణస్వీకారం



**(అక్షర విజేత):** గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని టిడిపి పలు కమిటీలో నియమించిన సభ్యులు స్థానిక ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో ప్రమాణస్వీకారం చేసారు,దీనిలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని వార్డుల వార్డు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జి, బూత్ కన్వీనర్,తదితర కమిటీ ల సభ్యులు ప్రమాణస్వీకారం చేయించి తదుపరి సభ్యులుతొ ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు,కార్యక్రమంలో మౌర్య సింహ,నియోజకవర్గం పరిధిలోని కార్పోరేటర్లు దాడి వెంకట రమేష్,బొమ్మిడి రమణ,శరగడం రాజశేఖర్,గల్లా చిన్న,89 వ వార్డు తెదేపా అధ్యక్షుడు బొడ్డేటి విజయ్ కుమార్, అయితంశెట్టి గోపి,దాడి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగానిర్మించిన మూడు లక్షల ఇళ్ల గృహ ప్రవేశం మహోత్సవం

### తాటియకులాగూడెం లో ఇంటి ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



జీలుగుమిల్లి **(అక్షర విజేత):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "అందరికీ ఇల్లు" పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా, జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని బుధవారం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో "అందరికీ ఇల్లు" పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంత గృహ కలల్ని సాకారం చేసుకుంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుకు రవికుమార్, ప్రధాన కార్యదర్శి



కరాటం సాయి, తాటియాకులగూడెం సర్పంచ్ వనమ రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు గంధం వెంకటేశ్వర, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు పద్దం వెంకటకృష్ణ, తమ్మన సాంబశివరావు, దుర్గారావు, బండారు అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, కట్టుపల్లి రాజా, హౌసింగ్ అధికారులు, తహసిల్దార్, మిగతా శాఖాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నారాయణ స్కూల్లో ఈ బి కిడ్జ్ వారు స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం



చిలకలూరిపేట **(అక్షర విజేత):** నారాయణ స్కూల్ చిలకలూరిపేట లో ఈ బి కిడ్జ్ వారు స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ జీ ఎం లక్ష్మణ్ రెడ్డి విచ్చేసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జెడ్ సి ఓ రేహానీ , వైస్ ప్రిన్సిపాల్ వసుంధ్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కె. శేషగిరి రావు కార్యక్రమాన్ని ప్రారంభించి, ఎస్ ఎల్ సి ప్రాముఖ్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ, "ఎస్ ఎల్ సి ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు" అని చెప్పారు. విద్యార్థులు తమ తరగతుల్లో చేసిన ప్రాజెక్టులు, మోడల్స్, అసైన్‌మెంట్లు మరియు క్రియేటివ్ వర్క్‌ను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి, ప్రిన్సిపాల్ కి తమ అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) అందజేశారు. చివరగా, ప్రిన్సిపాల్ కె. శేషగిరి రావు ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కృషి చేసిన ఈ-కిడ్జ్ టీచర్లు మరియు విద్యార్థులకు అభినందనలు తెలియజేశార

## పేదవారికి గృహ వసతే ఎన్డీఏ లక్ష్యం

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం **(అక్షర విజేత):** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలోని ప్రతి పేదవారికి గృహ వసతి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తాడేపల్లిగూడెం శాసనసభ్యు లు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంట పాడు మండలం చింతపల్లి లో బుధవారం ఆయన ఆరో ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలతో అనుగుణంగా రాష్ట్రంలోని పేదవారికి సొంత ఇంటి కలను ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకంలో నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చింతపల్లిలో సుమారు 25 లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారితో అయినా మాట్లాడారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను మరికొంతమందికి అందే విధంగా కూటమి ప్రభుత్వ పనితీరును తెలియచెప్పాలని ఆయన కోరారు. ప్రభుత్వం చేసిన సహాయాన్ని మనమే పది మందికి తెలియచెప్పాలని, తద్వారా మరికొందరికి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో చాపల రమేష్,, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్ పాల్గొన్నారు.

## మంత్రాలయంలో అభివృద్ధి కాంతులు రాఘవేంద్ర రెడ్డి. నాయకత్వంలో ప్రతి పేదింటికి వెలుగు

### కూటమి ప్రభుత్వం చేపట్టిన మూడు లక్షల గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా

### మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం **(అక్షర విజేత):** మంత్రాలయం ప మాధవరం లో గృహ ప్రవేశ కార్యక్రమం %-% మంత్రాలయం అభివృద్ధి దిశగా మరో ముందడుగుద మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 8,000 గృహ దరఖాస్తులు అందాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ గృహాల నిర్మాణం ద్వారా పేదలకు సురక్షిత నివాసం కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇప్పటి వరకు) - 2,13,180, ూహీూ(+) - 66,397, ూవీజీవీ% - 5,980, మొత్తంగా 2,85,557 గృహాలు నిర్మాణం పూర్తి అయ్యాయి. అదనంగా 3 లక్షల ఇళ్లు మరో దశలో నిర్మాణం పూర్తికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా లక్షలాది కుటుంబాలకు స్వంత గృహం లభించబోతోంది. ప్రత్యేక సబ్సిడీ వివరాలు ఎస్సీ .బిసి లకు ?2,00,000 సహాయం. ఎస్టి లకు ?2,35,000 వరకు ఆర్థిక మద్దతు. ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం అభివృద్ధి అంటే ప్రతి పేదింటి దీపం వెలగడం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో ప్రతి అర్హుడి ఇంటిలో ఆనందం వెలిగే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డీపీవో భాస్కర్ ,జనసేన ఇన్చార్జి లక్ష్మన్న ,బిజెపి ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి , మండల టీడీపీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి,మండల ఎమ్మార్వో రమాదేవి , ఎంపీడీవో నూర్జాహన్ , డీఈవో లాల్ కృష్ణ ,మాధవరం సర్పంచ్ ఇంద్రమ్మ ,మాజీ జెడ్పిటిసి ఆర్.లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశు పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్,ఇంజనీర్ అసిస్టెంట్ పవన్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ...

## పి.ఎమ్.ఎ.వై లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కు శంకుస్థాపన





**(అక్షర విజేత):** పెందుర్తి::విశాఖ పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని వేపగుంట 94 వ వార్డు ముత్యమాంబ కాలనీలొ ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ బి.యల్.సి.2.0 కార్యక్రమంలో లొ భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఇల్లు నిర్మాణం కు శంకుస్థాపన స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతులమీదుగా శంకుస్థాపన చేశారు,అలాగే ఈ పథకంలో ఇప్పటికే నిర్మించిన ఇల్ల లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ అత్యధికంగా పెందుర్తి నియోజకవర్గం లొ తొమ్మిది వందల మంది ఈ పథకం కింద ఇంటి నిర్మాణం కై దరఖాస్తు చేసుకోగా ఎనిమిది వందలమందికి లబ్ది చేకూరిందని మిగతా వారికి కూడా తదుపరి విడతలొ ఇల్లు నిర్మాణం కు కృషి చేస్తానని హామి ఇచ్చారు, అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ఈ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వటమె ప్రభుత్వం ధ్యేయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ కు లబ్ధిదారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు,కార్పోరేటర్లు బల్ల శ్రీనివాసరావు,రాపర్తి కన్నా,సేనాపతి వసంతకళ్యాణి,సేనాపతి శంకర్రావు,బిజెపి నియోజకవర్గం ఇన్చార్జి గొర్లె రాము నాయుడు,జనసేన వీర మహిళ పార్వతి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**(అక్షర విజేత):** ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరంలోని సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి బొగత బంగారు రావు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సభ్యులు వి.శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ శంకర్ మాట్లాడుతూ డిసెంబర్ 6,7 తేదీల్లో కడపలో జరుగు పార్టీ రాష్ట్ర తొమ్మిదో మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఈ మహాసభల ద్వారా పార్టీ గత కాలపు పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రజలు జీవన స్థాయిపై తీవ్ర ప్రభావం చూపుతున్న నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, విద్యా ఆరోగ్య రంగాల పతనం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అంశాలపై పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏగుపాటి అర్జునరావు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవోను రద్దు చేయాలని నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా..



కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ఒక్క పిలుపు వేల మందిని కదిలించింది., గ్రామాలను వదిలి కదిలి వచ్చేలా చేసింది., పట్టణాన్ని అభిమాన సంద్రంగా మార్చింది, జన జాతరకు నిదర్శనంగా నిలిచింది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పిలుపే ఓ ప్రభంజనమైంది ప్రజా ఉద్యమం" ర్యాలీని విజయవంతం చేసింది.. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజా ఉద్యమం పేరుతో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ర్యాలీ సూపర్ సక్సెస్ అయ్యింది. తుని నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేశారు. జై జగన్, జై రాజా నినాదాల హోరుతో తుని వీధులు దద్దరిల్లాయి. తుని పట్టణంలోని రాజా



కళాశాల మైదానం దగ్గర నుంచి ఆంజనేయ స్వామి గుడి, మెయిన్ రోడ్, గొల్ల అప్పారావు సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీ ఆద్యంతం జనహోరును తలపించింది. గొల్ల అప్పారావుసెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా కార్యకర్తలు ముందు నడవగా వెనుక మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. జెండాలు చేతబూనిన కార్యకర్తలు, నాయకులతో రోడ్లు నిండిపోయాయి. ఈ సందర్భంగా వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల జరిగే అనర్థాలకు సంబంధించి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ర్యాలీ ముగియగా అక్కడ డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ కు దాడిశెట్టి రాజా నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

### మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం **(అక్షర విజేత):** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేయాలని ఆలోచన విరమించుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ డిమాండ్ చేశారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ అనంతరం పట్టణంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్ పోతురాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో దుర్మార్గంగా వైద్య విద్య అభ్యసించాలని అనుకునే పేద విద్యార్థుల ఆశలను అడిఆసలు చేస్తోందంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.17 మెడికల్ కాలేజీలు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు అందుబాటులోకి రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. 5 కాలేజీలు ఇప్పటికే అందుబాటులోకి రాగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. వీటి వల్ల జగన్మోహన్ రెడ్డి కి, గత ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పీపీపీ మోడ్ అంటూ ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదలకు దక్కాల్సిన ఉచిత విద్యను, ఉచిత వైద్యాన్ని దూరం చేస్తూ కోట్లు కొట్టేసే విధంగా ఈ కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఇంత దుర్మార్గమైన పరిపాలన చేస్తారనే ఎన్నికలో చెప్పి అధికారంలోకి



వచ్చారా అంటూ ప్రశ్నించారు. సనాతన ధర్మం అనే మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని,. మీ కూటమి ప్రభుత్వంకి చెందిన వ్యక్తి 2లక్షల కిలోల గో మాంసంను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉంటే మీరు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. మెట్లు కడగడం తప్ప మీకు ఏమి తెలుసని, చంద్రబాబుని చూసి కాదు పవన్ కళ్యాణ్ ని చూసి నీ సామాజిక వర్గం నీకు ఓట్లు వేస్తే నువ్వు చేస్తుంది ఏంటని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు రాసిచ్చిన స్క్రిప్టు లు చదవడం, చెప్పింది చేయడం తప్ప మీరు చేసేది ఏముందన్నారు. విమానాలు ఎక్కి తిరగడం తప్ప ప్రజలకు పవన్ కళ్యాణ్ చేసింది ఏమీలేదని బ్రేక్ ఫాస్ట్ హైదరాబాద్, లంచ్ తిరుపతి, మళ్ళీ డిన్నర్ హైదరాబాద్ ఇదే పవన్ కళ్యాణ్ దినచర్య అంటూ ఎద్దేవా చేసారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయొద్దని ప్రజలు మొర పెట్టుకుంటుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు పట్టించుకోట్లేదని ప్రశ్నించారు. స్థానికంగా ఇండోర్ స్టేడియం సిమ్మింగ్ పూల్ అంటూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, వైఎస్ఆర్సిపి పట్టణ కమిటీ చైర్మన్ కొలుకూరి ధర్మరాజు, కర్రీ భాస్కరరావు, కొట్టు నాగేంద్ర, బొద్దాని శ్రీను, సాంబయ్య, నరేంద్ర పాల్గొన్నారు.



# తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటేనే బిడ్డలైన కార్యకర్తల భవిష్యత్ కు తిరుగుండదు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట (అక్షర విజేత) : మన నాయకుడి కష్టం.. కృషిలోనే రాష్ట్ర భవిష్యత్.. పార్టీ భవిష్యత్ ఇమిడిఉన్నాయనే నిజాన్ని ప్రతి కార్యకర్త గుర్తించాలి ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, రాష్టానికి వస్తున్న పెట్టుబడులపై విస్తృత ప్రచారం జరగడం లేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, వ్యక్తిగత అభిప్రాయాలు, అసంతృప్తులు పక్కనపెట్టి, సుదీర్ఘ లక్ష్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం : నియోజకవర్గస్థాయి మండల, క్లస్టర్, బూత్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటే ఎప్పటికైనా బిడ్డల్లాంటి కార్యకర్తలకు తప్పక న్యాయం జరుగుతుందని, వారి భవిష్యత్ కు తిరుగు ఉండదని, ఈ సత్యాన్ని టీడీపీ కార్యకర్తలు, నాయకులు విధిగా గ్రహించాలని, మన నాయకుడు చంద్రబాబు మన పనితీరు సరిగా లేదని బాధపడుతున్నారని, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కేడర్ చురుగ్గాలేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో జరిగిన నియోజకవర్గస్థాయి మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథి హోదాలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణితో కలిసి తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రత్తిపాటి.. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతర కేక్ కటింగ్ చేసి మైకుల చేత ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీశ్రేణుల్ని ఉద్దేశించి కీలకోపన్యాసం చేశారు. . తెలుగుదేశంతో పాటు మిత్రపక్షాలైన కూటమిపార్టీలను గౌరవించాలని, అప్పుడే మన నాయకుడు రాష్ట్రం కోసం, ప్రజల కోసం పడుతున్న శ్రమకు సార్థకత చేకూరుతుందని ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు గుర్తించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవమేనని, కానీ ఎక్కడ లోపముందో వారు కూడా గమనించాలన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, భేషజాలతో పార్టీకి నష్టం కలిగించే ఆలోచనల్ని అందరూ విడనాడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు నాయకుడి కష్టాన్ని గుర్తించకుండా స్వప్రయోజనాలతో వ్యవహరిస్తున్నారన్నారు. ఇదే విధానం కొనసాగితే శ్రేణులతో పాటు పార్టీకి కూడా నష్టం వాటిల్లుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పినట్టు కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే, మూడు పార్టీల శ్రేణులకు ఎనలేని మేలు కలుగుతుందన్నారు.



## రాష్ట్రం, ప్రజలకోసం పదవులు, ప్రాధాన్యత అంశాల కోసం అసంతృప్తి, అసమ్మతి సరికాదు..



పదవులు ఉన్నా లేకున్నా ఐక్యత చాలా ముఖ్యమన్న ప్రత్తిపాటి. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విషప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో కూడా పట్టుదలతో పనిచేయాలన్నారు. చంద్రబాబు, లోకేశ్ లు దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు రేయింబవళ్లు తీవ్రంగా శ్రమిస్తోంది మన భవిష్యత్, రాష్ట్ర భవిష్యత్ కోసమేననే నిజాన్ని అందరూ అంగీకరించాలన్నారు. వయసును, ఆరోగ్యాన్ని ఖాతరు చేయకుండా ఆయన ఎవరికోసం కష్టపడుతున్నారో తెలుసుకోకపోతే మొదటికే మోసం వస్తుందన్నారు. మూడుపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పదవుల సర్దుబాటులో చిన్నచిన్న అసంతృప్తులు ఉంటాయని, ఈ రోజు కాకుంటే రేపైనా న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పనిచేయాలి గానీ, అసంతృప్తి,



అసమ్మతితో వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు.

## పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయి పర్యటనలతో పాటు సోషల్ మీడియాలోనూ వైసీపీకి చెక్ పెట్టి పైచేయి సాధించాలి

ఈ ఐదేళ్లలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇది లేదు అనే విధంగా అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఉన్నట్టు చెప్పిన ప్రత్తిపాటి, ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్య వీడిపోతే, అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఏపీనే టాప్ లో ఉందన్న ప్రత్తిపాటి. తల్లికి వందనం సహా అధినేత సమర్థంగా అమలుచేస్తున్న పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తే, ఓటు బ్యాంకు పెంచుకోవడం పెద్దకష్టం కాబోదన్నారు. గత ఎన్నికల్లో నమోదైన ఓట్ షేర్ కంటే అదనంగా 10 శాతం పెరిగేలా ప్రతి కార్యకర్త, నాయకుడు విధిగా ప్రజలతో మమేకం కావాల్సిందేనని, ముఖ్యంగా పేదల సేవలో (పింఛన్ల పంపిణీ) కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించడంతో పాటు.. సోషల్ మీడియాలో వైసీపీ దుష్ప్రచారానికి చెక్ పెట్టడంలో మనదే పైచేయి అయ్యేలా మైండ్ కి పనిచెప్పాలన్నారు. పార్టీఆదేశాలు ఇవ్వకముందే వ్యక్తిగత అంశాల జోలికి పోకుండా, దుష్ప్రచారం చేయకుండా కేవలం పార్టీ ప్రజలకు చేస్తున్న మంచినే ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేసుకుంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గానికి వీలైనన్ని నిధులు సాధించే ప్రయత్నం చేస్తున్నట్టు ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమానికి విచ్చేసిన పసుపు శ్రేణులకు భోజన ఏర్పాట్లు చేయించిన ప్రత్తిపాటి... వారితో మాట్లాడుతూ అక్కడే భోజనం చేశారు.

# తెల్ల ఉల్లిని తేలికగా తీసుకోవద్దండోయ్.. ఇందులోని ఆరోగ్య రహస్యాలు తెలిస్తే..



ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదనే నానుడి. అందుకు తగినట్టుగానే ఇందులోని గొప్ప గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బయాటిక్ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. అయితే, ఉల్లిపాయల్లో రెడు రకాలు ఉంటాయి. తెల్ల ఉల్లి, ఎర్ర ఉల్లి అనేవి. వీటిలో తెల్ల ఉల్లి ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.. తెల్ల ఉల్లిపాయ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడుతుంది. తెల్ల ఉల్లిపాయలలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి మంచి సమస్య నుంచి మంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని క్రోమియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తెల్ల ఉల్లిపాయల్లో ఉండే క్రోమియం, సల్ఫర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ లేదా ప్రీ-డయాబెటిక్ రోగులకు మితంగా వాడితే చాలా మంచిది.తెల్ల ఉల్లిపాయలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మంచి మూలం. తెల్ల ఉల్లిపాయలు యాంటీఆక్సిడెంట్లలో కూడా సమృద్ధిగా ఉన్నాయి. ఎన్నో పోషక విలువలు కలిగివున్న ఉల్లిపాయ విటమిన్లు, , ఫోలేట్, పొటాషియం మంచి మూలం. ఇందులోని గుణాలు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, క్వెర్సెటిన్ వంటి మొక్కల సమ్మేళనాలను ఉల్లిపాయలో సమృద్ధిగా ఉంటాయి. తెల్ల ఉల్లిపాయలతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ రక్తపోటును తగ్గించడంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టుకు చాలా మేలు చేస్తుంది తెల్ల ఉల్లిపాయ రసం, జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా, చుండ్రు, జుట్టు అకాల నెరసిపోవడాన్ని నివారిస్తుంది. జుట్టును మెరిసేలా చేస్తుంది.

# 89 వ వార్డు తెదేపా అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణస్వీకారం





గోపాలపట్నం:: (అక్షర విజేత) : జివిఎంసి 89 వ వార్డు తెదేపా అధ్యక్షుడు గా బొడ్డేటి విజయ్ కుమార్,కార్యదర్శి గా గవ్వ భాస్కరరావు బుధవారం స్థానిక ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు కమిటీల సభ్యులు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో భాగంగా విజయ్, భాస్కర్ ప్రమాణస్వీకారం చేసారు,ఈ సందర్భంగా విజయ్, భాస్కర్ మాట్లాడుతూ మాపై నమ్మకం తొ మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ కు,అలాగె మా గురు సమానులు ఎమ్మెల్యే గణబాబు కు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ కొరకు మా శాయశక్తులా కష్టపడి పనిచేస్తామని అన్నారు, కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ దాడి వెంకట రమేష్, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కఫంతో బాధపడుతున్నారా..? ఇలా చేస్తే వెంటనే దగ్గు నుంచి ఉపశమనం..

శీతాకాలంలో జలుబు, దగ్గు - ఫ్లూ రావడం సర్వసాధారణం.. కానీ కఫం చాలా కాలంగా బయటకు వస్తుంటే, మీరు దాని కోసం కొన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం మంచిది. పసుపు కఫం సమస్య నుంచి బయటపడేందుకు ఆయుర్వేదం పరిష్కారాలను అందిస్తోంది.. అవేంటో తెలుసుకోండి. శీతాకాలంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇన్ఫెక్షన్లు, జలుబు, జ్వరం బారిన పడతారు. శీతాకాలంలో కఫం ఉత్పత్తి ఆందోళన కలిగిస్తుంది. కొన్నిసార్లు, కఫం రంగు పసుపు రంగులోకి మారుతుంది. ఇది శరీరంలో ఇన్ఫెక్షన్ లేదా వాపును సూచిస్తుంది. కఫం ఉత్పత్తి ప్రారంభ రోజుల్లో ఆందోళన చెందడానికి ఏమీ లేనప్పటికీ, కఫం 10 లేదా అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగడంతోపాటు.. జ్వరం %-% జలుబు లక్షణాలతో ఉంటే వైద్యుడిని సంప్రదించండి.కఫం దేనిని సూచిస్తుంది?ఆయుర్వేదంలో, దీనిని కఫం %-% పిత్త దోషాల మధ్య సమతుల్యతగా చూస్తారు. శరీరంలోని తెల్ల రక్త కణాలు (%ఔదీజ%లు) ఇన్ఫెక్షన్లతో పోరాడి నాశనం చేసినప్పుడు కఫం పసుపు రంగులో ఉంటుంది. ఇది శరీరం వాపు %-% ఇన్ఫెక్షన్‌తో పోరాడుతుందని సూచిస్తుంది.ఆయుర్వేదం కఫానికి అనేక గృహ నివారణలను అందిస్తుంది. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల కఫం పేరుకుపోవడం నెమ్మదిస్తుంది. ఉదాహరణకు ఆవిరి పీల్చడం.. ఆవిరి పీల్చడం వల్ల గట్టిదనం, కఫం రెండింటి నుండి ఉపశమనం లభిస్తుంది. పీల్చేటప్పుడు, కఫం సమస్యగా మారినప్పుడల్లా, మీ నోరు తెరిచి ఆవిరిని పీల్చాలని సూచిస్తున్నారు. ఇది కఫాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ప్రజలు తరచుగా తమ ముక్కు ద్వారా ఆవిరిని పీల్చడానికి ప్రయత్నిస్తారు.. ఇది తప్పు అని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు. కఫం తగ్గడానికి, గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగడం, ఉప్పునీటితో పుక్కిలించడం, ఆవిరి పట్టడం వంటివి చేయడం ద్వారా వెంటనే ఉపశమనం పొందవచ్చు..శతాబ్దాల నాటి ఉపశమన చిట్కా..పసుపు పాలు కూడా దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తాయి. రాత్రిపూట పచ్చి పసుపు %-% పాలను కలిపి మరిగించి తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరాన్ని వేడి చేస్తుంది.. ఇంకా కఫాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. పసుపు కఫం వల్ల కలిగే వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. లైకోరైస్ అనేది దగ్గు నుండి జ్వరాలు వరకు వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయడానికి ఉపయోగించే ఔషధ మూలిక. లైకోరైస్ కషాయాన్ని ఉదయం %-% సాయంత్రం తీసుకోవచ్చు లేదా పగటిపూట నమలి తినవచ్చు.తులసితో కూడా ఉపశమనం.. తులసి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. తులసి సారాన్ని తేనెతో కలిపి తీసుకోవచ్చు. తులసి ఆకులను రుబ్బి, తేనె %-% ఎండిన అల్లం వేసి, కొద్దిగా వేడి చేయండి. దీనిని రోజుకు మూడు సార్లు తీసుకోవచ్చు. ఈ నివారణ పిల్లలు %-% పెద్దలకు సమానంగా ప్రయోజనకరంగా ఉంటుంది.కఫంతో బాధపడుతున్నారా..? ఇలా చేస్తే వెంటనే దగ్గు నుంచి ఉపశమనం..శీతాకాలంలో జలుబు, దగ్గు - ఫ్లూ రావడం సర్వసాధారణం.. కానీ కఫం చాలా కాలంగా బయటకు వస్తుంటే, మీరు దాని కోసం కొన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం మంచిది. పసుపు కఫం సమస్య నుంచి బయటపడేందుకు ఆయుర్వేదం పరిష్కారాలను అందిస్తోంది.. అవేంటో తెలుసుకోండి.శీతాకాలంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇన్ఫెక్షన్లు, జలుబు, జ్వరం బారిన పడతారు. శీతాకాలంలో కఫం ఉత్పత్తి ఆందోళన కలిగిస్తుంది. కొన్నిసార్లు, కఫం రంగు పసుపు రంగులోకి మారుతుంది. ఇది శరీరంలో ఇన్ఫెక్షన్ లేదా వాపును సూచిస్తుంది. కఫం ఉత్పత్తి ప్రారంభ రోజుల్లో ఆందోళన చెందడానికి ఏమీ లేనప్పటికీ, కఫం 10 లేదా అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగడంతో పాటు.. జ్వరం %-% జలుబు లక్షణాలతో ఉంటే వైద్యుడిని సంప్రదించండి.కఫం దేనిని సూచిస్తుంది? ఆయుర్వేదంలో, దీనిని కఫం %-% పిత్త దోషాల మధ్య సమతుల్యతగా చూస్తారు. శరీరంలోని తెల్ల రక్త కణాలు (%ఔదీజ%లు) ఇన్ఫెక్షన్లతో పోరాడి నాశనం చేసినప్పుడు కఫం పసుపు రంగులో ఉంటుంది. ఇది శరీరం వాపు %-% ఇన్ఫెక్షన్‌తో పోరాడుతుందని సూచిస్తుంది.ఆయుర్వేదం కఫానికి అనేక గృహ నివారణలను అందిస్తుంది. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల కఫం పేరుకుపోవడం నెమ్మదిస్తుంది. ఉదాహరణకు ఆవిరి పీల్చడం.. ఆవిరి పీల్చడం వల్ల గట్టిదనం, కఫం రెండింటి నుండి ఉపశమనం లభిస్తుంది. పీల్చేటప్పుడు,



కఫం సమస్యగా మారినప్పుడల్లా, మీ నోరు తెరిచి ఆవిరిని పీల్చాలని సూచిస్తున్నారు. ఇది కఫాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ప్రజలు తరచుగా తమ ముక్కు ద్వారా ఆవిరిని పీల్చడానికి ప్రయత్నిస్తారు.. ఇది తప్పు అని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు. కఫం తగ్గడానికి, గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగడం, ఉప్పునీటితో పుక్కిలించడం, ఆవిరి పట్టడం వంటివి చేయడం ద్వారా వెంటనే ఉపశమనం పొందవచ్చు..శతాబ్దాల నాటి ఉపశమన చిట్కా..పసుపు పాలు కూడా దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తాయి. రాత్రిపూట పచ్చి పసుపు %-% పాలను కలిపి మరిగించి తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరాన్ని వేడి చేస్తుంది.. ఇంకా కఫాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. పసుపు కఫం వల్ల కలిగే వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. లైకోరైస్ అనేది దగ్గు నుండి జ్వరాలు వరకు వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయడానికి ఉపయోగించే ఔషధ మూలిక. లైకోరైస్ కషాయాన్ని ఉదయం %-% సాయంత్రం తీసుకోవచ్చు లేదా పగటిపూట నమలి తినవచ్చు.తులసితో కూడా ఉపశమనం.. తులసి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. తులసి సారాన్ని తేనెతో కలిపి తీసుకోవచ్చు. తులసి ఆకులను రుబ్బి, తేనె %-% ఎండిన అల్లం వేసి, కొద్దిగా వేడి చేయండి. దీనిని రోజుకు మూడు సార్లు తీసుకోవచ్చు. ఈ నివారణ పిల్లలు %-% పెద్దలకు సమానంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

# విద్యార్థుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే





తాడేపల్లిగూడెం (అక్షర విజేత) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం చింతపల్లిలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పల్లె బాట పట్టారు. కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించారు . ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. చింతపల్లి స్కూల్ విద్యార్థినిలు పక్క గ్రామమైన ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం కాశిపాడులో గల మండల పరిషత్ స్కూల్స్, జిల్లా పరిషత్ స్కూల్స్ లలో విద్యను అభ్యసించుచున్నారు. కొందరు విద్యార్థినిలు ఎమ్మెల్యే బొలిశెట్టి దగ్గరకు వెళ్లి వారు చదువుతున్న స్కూళ్లలో భోజనం సరిగా లేదని తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజుతో మర్యాదపూర్వకంగా మాట్లాడి చరవాణి నుండి కలెక్టర్ వారితో సమన్వయం చేసి గురువారం నుండి ఆయా స్కూల్స్ కు వెంకటరమణ గూడెం లో గల భారతీయ విద్యా భవన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మధుర అన్నాన్ని వెంటనే పంపించవలసిందిగా ఆదేశించి విద్యార్థినిలు సమస్యను వెంటనే పరిష్కరించారు పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి, గ్రామ సర్పంచ్ ,మండల అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇది మామూలు బెల్లం, పుట్నాలు కాదు..ఆరోగ్యానికి ఔషధ నిధి.. శక్తి బూస్టర్.

బెల్లం, శనగ పప్పు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బెల్లం, శనగలు అనేవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే ప్రసిద్ధ , పోషకమైన కలయిక. శక్తిని పెంచే ఈ ఆహారాన్ని సూపర్ ఫుడ్ గా కూడా పిలుస్తారు. శనగలలో ప్రొటీన్, ఫైబర్, అవసరమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, సహజ తీపి పదార్థం అయిన బెల్లం శక్తి, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. అవి కలిపినప్పుడు, రుచి, పోషకాల సమతుల్యతను సృష్టిస్తాయి.ఇది మామూలు బెల్లం, పుట్నాలు కాదు..ఆరోగ్యానికి ఔషధ నిధి.. శక్తి బూస్టర్..! శనగలు బెల్లం.. కలిపి తింటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేయించిన శనగలు, బెల్లం కలిపి తినటం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. బెల్లం, శనగలను కలిపినపుడు అది విటమిన్లు, ఖనిజాలతో నిండిన మంచి పౌష్టికాహారం అవుతుంది. వేయించిన శనగల్లో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. బెల్లం యాంటీ యాక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బెల్లంలో జింక్, సెలీనియంలు ఎక్కువగా ఉంటాయి. వేయించిన శనగలు విటమిన్ బి6, విటమిన్ సి, ఫోలేట్, నియాసిన్, థియామిన్, రిబోఫ్లేవిన్, మాంగనీస్, ఐరన్ ఇలా ఎన్నో విటమిన్స్ ఉంటాయి..బెల్లం, వేయించిన శనగలు రెండూ జింక్‌తో నిండి ఉంటాయి, ఇది శరీరంలో 300 ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడేవారికి ఈ రెండు కలిపి తింటే మంచిది. వారు పడుకునే ముందు రాత్రి కొంచెం వేపిన శనగలు, బెల్లంలను పాలతో కలిపి తీసుకోవాలి. ఇది మీ ఊపిరితిత్తులను శుభ్రం చేయడానికి మరియు కాలుష్య సంబంధిత వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. బెల్లంలోని ఐరన్, శనగల్లోని ప్రోటీన్, రుతుస్రావం సమయంలో స్త్రీ రక్తం కోల్పోడానికి, తమను తాము తిరిగి శక్తివంతం చేసుకోవడానికి ఈ పోషకాలు రెండూ ముఖ్యమైనవి.రక్తహీనత లేదా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని శనగలు, బెల్లం కలిపి తినాలని నిపుణులు చెబుతున్నారు. పప్పులో ఫైబర్



పుష్కలంగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రెండింటినీ కలిపి తినడం మంచిది. ఇది శరీరంలోని ప్రతి బలహీనతను తొలగిస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలో ఉన్న పొటాషియం వాళ్ళ స్ట్రోక్, గుండెపోటు వంటి కార్డియాక్ సిస్టమ్ కు సంబంధించిన సమస్యలు రాకుండా సాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫుడ్ బెస్ట్ ఆప్షన్. బెల్లం,శనగలు కలిపి తినడం వల్ల మీ జీవక్రియను పెంచుతుంది. ఉబకాయంతో బాధపడేవారిలో బరువు తగ్గడానికి సాయపడుతుంది.ఇవి కూడా చదవండివివాహ పంచమి రోజున ఇలా చేస్తే మీ దాంపత్య జీవితం వెలిగిపోతుందట..! బెల్లం వేడెక్కించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది, ఆరోగ్యంగా ఉంటుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. శనగపప్పులో ఫైబర్ ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యానికి, జీర్ణక్రియకు అద్భుతమైనది. బెల్లం, శనగ పప్పు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బెల్లం, శనగలు అనేవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే ప్రసిద్ధ , పోషకమైన కలయిక. శక్తిని పెంచే ఈ ఆహారాన్ని సూపర్ ఫుడ్ గా కూడా పిలుస్తారు. శనగలలో ప్రోటీన్, ఫైబర్, అవసరమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, సహజ తీపి పదార్థం అయిన బెల్లం శక్తి, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. అవి కలిపినప్పుడు, రుచి, పోషకాల సమతుల్యతను సృష్టిస్తాయి.రక్తహీనత లేదా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని శనగలు, బెల్లం కలిపి తినాలని నిపుణులు చెబుతున్నారు. పప్పులో ఫైబర్ పుష్కలంగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రెండింటినీ కలిపి తినడం మంచిది. ఇది శరీరంలోని ప్రతి బలహీనతను తొలగిస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలో ఉన్న పొటాషియం వాళ్ళ స్ట్రోక్, గుండెపోటు వంటి కార్డియాక్ సిస్టమ్ కు సంబంధించిన సమస్యలు రాకుండా సాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫుడ్ బెస్ట్ ఆప్షన్. బెల్లం,శనగలు కలిపి తినడం వల్ల మీ జీవక్రియను పెంచుతుంది. ఉబకాయంతో బాధపడేవారిలో బరువు తగ్గడానికి సాయపడుతుంది.ఇవి కూడా చదవండివివాహ పంచమి రోజున ఇలా చేస్తే మీ దాంపత్య జీవితం వెలిగిపోతుందట..! బెల్లం వేడెక్కించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది, ఆరోగ్యంగా ఉంటుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. శనగపప్పులో ఫైబర్ ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యానికి, జీర్ణక్రియకు అద్భుతమైనది. బెల్లం, శనగ పప్పు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

# ఓరీ దేవుడో.. ఈ పండ్లు తినాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిందేనట..ఒక్కో పండు ధర లక్షల్లోనే..





మార్కెట్లో ఎన్నో రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. ఒక్కో పండుకు ఒక్కో ధర ఉంటుంది. కొన్ని పండ్లు వాటి రుచి, రంగు, వాసన కంటే వాటి ఖరీదైన ధరల కారణంగా ప్రసిద్ధి చెందాయి. ఈ క్రమంలోనే ప్రపంచంలోని అత్యంత ఖరీదైన పండ్లు అనేకం ఉన్నాయి. వాటిని దాదాపుగా సామాన్య, మధ్య తరగతి ప్రజలేవరూ కొనలేనంత ధర పలుకుతున్నాయి. ఈ పండ్లు కొనాలంటే లక్షలు వెచ్చించాల్సి ఉంటుంది. అలాంటి పది పండ్ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం . హొక్కైడో పుచ్చకాయ (జపాన్): దీనిని 'యుబారి కింగ్' పుచ్చకాయ అని కూడా పిలుస్తారు. దీని ధర సుమారు 25,000, అంటే దాదాపు రూ.22 లక్షలు. దీనిని జపాన్‌లోని హొక్కైడోలోని ఒక ప్రత్యేక ప్రాంతంలో పండిస్తారు. దీని రుచి చాలా తీపిగా ఉంటుంది. అద్భుతమైన వాసన, జ్యూసి కండ కలిగి ఉంటుంది. జపాన్‌లో, దీనిని ధనవంతులు బహుమతిగా ఇచ్చి పుచ్చుకుంటూ ఉంటారు.రూబీ రోమన్ గ్రేప్ (జపాన్): ఈ ద్రాక్ష ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ద్రాక్షలలో ఒకటి. దీని ధర ఒక్కో సంచికి 8,400. ఈ ద్రాక్ష పరిమాణంలో పెద్దగా, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. అపారమైన తీపిని కలిగి ఉంటుంది. ఇది సాధారణ మార్కెట్లో అందుబాటులో లభించదు. కానీ వేలంలో అమ్ముతారు. డెన్సుకే మెలోన్ (జపాన్): నల్లటి చర్మం కలిగిన ఈ ప్రత్యేక రకం పుచ్చకాయ 6,000 కు అమ్ముడవుతోంది. ఇది జపాన్‌లోని హొక్కైడో ప్రాంతంలో మాత్రమే పెరుగుతుంది. దీని రుచి సాధారణ పుచ్చకాయల కంటే తియ్యగా, సుగంధంగా ఉంటుంది.

## ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్ త్వరలోనే
## ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది



మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్-సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక పేర్కొంది. ఇటీవల డీఎస్‌సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ పీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన
## ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మిత్రమా డిసెంబర్ 31 వరకు
## చివరి అవకాశం లేకుంటే రూ.10 వేల పెనాల్టీ!




ఆదాయపు పన్ను దాఖలు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను తెలుసకోవడం చాలా ముఖ్యం. చిన్నపాటి పొరపాట్లు చేసినా పన్ను చెల్లింపుదారులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. జూలై 31, 2024 ఆదాయపు పన్ను దాఖలుకు చివరి తేదీ ఉండేది. ఈ తేదీని మిస్ అయిన వ్యక్తులు తప్పనిసరిగా డిసెంబర్ 31, 2024లోపు ఆలస్యమైన రిటర్న్‌ను ఫైల్ చేయాలి. దీని కోసం (2024-25 పన్ను దాఖలు) ఆలస్యంగా పన్ను దాఖలు రుసుము రూ.5,000 చెల్లించాలి. అన్నింటిలో మొదటిది. వాపసు ఆలస్యం ఏమిటి? దీనికి పెనాల్టీ ఎంత? మీరు పన్నులు వేయకపోతే ఏమి జరుగుతుందో చూద్దాం. ముందుగా వాయిదా వేసిన ఆదాయపు పన్ను అంటే ఏమిటి? పెనాల్టీ మొత్తం గురించి చూద్దాం.

### ఆలస్యమైన ఆదాయపు పన్ను...

ఆలస్యమైన ఆదాయపు పన్ను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(1) కింద వర్తిస్తుంది. ఇది గడువు తేదీకి లేదా అంతకు ముందు చెల్లింపులు చేయని ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది సెక్షన్ 139(4) కింద ఆలస్యమైన ఆదాయంగా పరిగణించబడుతుంది. జూలై 31, 2024 2023-2024 సంవత్సరానికి ఆదాయపు పన్ను ఆలస్యంగా దాఖలు చేయడానికి చివరి తేదీ. పన్ను చెల్లింపుదారులు ఈ సమయానికి వారి వ్యక్తిగత లేదా కార్పొరేట్ ఆదాయపు పన్ను రిటర్న్‌లను అంచనా వేసి దాఖలు చేసి ఉండాలి.

### చివరి తేదీ ఏమిటి?

ఆలస్యంగా పన్ను దాఖలు చేయడానికి డిసెంబర్ 31చివరి తేదీ. మీరు ఈ తేదీలోపు మీ పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. లేకుంటే పన్ను దాఖలు చేసిన వారికి రూ.10 వేలకు పైగా జరిమానా విధిస్తారు. అంటే మీ ఆదాయం రూ.5 లక్షలు దాటితే పన్ను చెల్లించకుంటే ఈ జరిమానా విధిస్తారు. అలాగే, పన్ను చెల్లింపు ఆలస్యంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఆలస్యమైన ఆదాయపు పన్నును ఎలా ఫైల్ చేయాలి? ఆదాయపు పన్ను శాఖ పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీ పాన్ నంబర్‌తో లాగిన్ కావాలి. ఐటీఆర్ ఫారమ్‌పై క్లిక్ చేయండి. తగిన ఫారమ్‌ను ఎంచుకుని, ఆదాయ సమాచారాన్ని అందించండి. మూల్యాంకన సంవత్సరాన్ని ఎంచుకోండి. ఆదాయం, ఖర్చులు, బాధ్యతలతో సహా సమాచారాన్ని అందించండి. ఆదాయపు పన్ను చెల్లించండి. బకాయి ఉన్న ఆదాయపు పన్నుపై పెనాల్టీ, వడ్డీ విధించబడుతుంది. రిటర్న్‌ని సమర్పించుపై క్లిక్ చేయండి. ఆధార్ వెరిఫికేషన్ కూడా జరుగుతుంది. అలాగే, ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను చెల్లించేటప్పుడు నెట్ బ్యాంకింగ్ ధృవీకరణ జరుగుతుంది.

# మార్కెట్లోకి హెూండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హెూండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హెూండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హెూండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.




### హెూండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హెూండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంఎస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హెూండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

ఫ్యాబ్రిక్ అప్ హెూల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హెూల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రైంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

### హెూండా అమేజ్ వీఎక్స్ ఇలా

హెూండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హెూండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

# సరికొత్త మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ చేస్తే లాభాల పంటే



ఇది ఒక ఈక్విటీ ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక. యూనియన్ మ్యూచువల్ ఫండ్ తన కొత్త ఫండ్ ఆఫర్ %-% యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఊపందుకుంటున్న స్టాక్‌లలో పెట్టుబడి వ్యూహాన్ని అనుసరించి, ఫ్యాక్టర్-బేస్డ్ ఇన్వెస్టింగ్‌లోకి ప్రవేశించడాన్ని ఇది సూచిస్తుంది. మొమెంటం ఫండ్ నవంబర్ 28, 2024 నుండి సభ్యత్వాల కోసం ఓపెన్ చేయగా, ఇప్పుడు ముగియనున్నట్లు ప్రకటించింది. ఫండ్ (న్యూ ఫండ్ ఆఫర్ ) నవంబర్ 28న సబ్‌స్క్రిప్షన్‌ల కోసం ప్రారంభించగా, డిసెంబర్ 12, 2024న క్లోజ్ కానుంది. అయితే సబ్‌స్క్రిప్షన్‌లు కేటాయింపు నుండి 5 పని దినాలలోపు తిరిగి తెరవనున్నారు. యూనియన్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్ ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్. మొమెంటం థీమ్‌ను అనుసరించే స్కీమ్. ఇది మొమెంటం చూపించే స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది. యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్, యాజమాన్య పరిమాణాత్మక నమూనాను అనుసరిస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడానికి నియమ నిబంధనలతో అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొమెంటంకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. అయితే ఈ పెట్టుబడులు పూర్తిగా నియమ నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేయడం, పెట్టుబడిదారులకు లాభాలు అందించడం, వారి సమస్యలను సులభతరం చేస్తుంది. అంతేకాదు పెట్టుబడులపై నిరంతరం పర్యవేక్షిస్తుందని కో-ఫండ్ మేనేజర్ గౌరవ్ చోప్రా తెలిపారు. ఇది ఒక ఈక్విటి ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక 15 ఏళ్లుగా పలు రకాల ఫండ్స్ ఫాలో అవుతూ యూనియన్ యాక్టీవ్ ఫండ్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ధర పెరుగుదల, స్థిరమైన లాభాలు, ఈక్విటి మొదలైన వాటితో ట్రస్ట్ ముందుకు సాగుతోంది. అంతేకాకుండా ఈ ట్రస్ట్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని చేకూరుస్తోంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు సరైన స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి మంచి వ్యూహాలను అందిస్తుంది. అలాగే ఈ ఫండ్‌లో పెట్టుబడులపై పూర్తిగా నియమ నిబంధనలతో ఉంటాయి. సంజయ్ బెంబాల్కర్, హెడ్ ఈక్విటీ జోడించారు, "మొమెంటం పెట్టుబడిదారులు ఎలా వ్యవహరిస్తారు అనే దాని గురించి ఈక్విటీ హెడ్ సంజయ్ బెంబాల్కర్ మాట్లాడారు. ఇన్వెస్టర్లకు సరైన సమాచారం అందించడం, స్టాక్ ధరలను పెంచడం, పెట్టుబడిదారులు లాభాలు అర్జించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. అన్ని స్కీమ్ సంబంధిత వివరాలు పూర్తిగా తెలుసుకొని ఇన్వెస్ట్ చేయడం మంచిది.

# వికారాబాద్ కుర్రోడి సత్తా రూ.2 కోట్ల ప్యాకేజీతో అమెజాన్‌లో కొలువు

తెలంగాణ కుర్రోడు దిగ్గజ వ్యాపార సంస్థ అమెజాన్ లో భారీ ప్యాకేజీతో కొలువు దక్కించుకున్నాడు. ఎక్కడో మారుమూల గ్రామంలో చదువుకుని అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన అమెజాన్ లో ఉన్నత కొలువు దక్కడంటై గ్రామస్థులతో పాటు, తల్లిదండ్రులు సైగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఏకంగా గ్రోబల్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ఏడాదికి రూ.2 కోట్ల వార్షిక ప్యాకేజీతో కొలువు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటికే ఆఫర్ లెటర్ కూడా అందుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం నుంచి ఉద్యోగంలో చేరేందుకు సిద్ధమయ్యాడు. అతనెవరో.. ఏం చదువుకున్నాడో.. ఆ వివరాలు మీకోసం.. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీ గురించే మనం చర్చిస్తుంది. అర్బాజ్ ఖురేషీకి చిన్నప్పటి నుంచే చదువుపై మక్కువ ఎక్కువ. ఐఐటీ పట్నాలో బీటెక్‌లో సీటు దక్కించుకున్న అర్బాజ్ ఖురేషీ 2019లో ఖురేషీ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ డిగ్రీ పూర్తి చేశాడు. బీటెక్ మూడో ఏడాదిలో ఉండగానే.. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ ఎక్స్‌ఫర్ట్ గేల్ డయాస్ వద్ద 3 నెలలు ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశాడు. ఆ తర్వాత బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో ఉద్యోగం రావడంతో.. అక్కడ రెండేళ్ల పాటు జాబ్ చేశాడు. అనంతరం అమెరికాకు వెళ్లి, అక్కడ యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పూర్తి చేశాడు. తాజాగా ప్రఖ్యాత వ్యాపార దిగ్గజం అమెజాన్ ఐటీ సంస్థలో కొలువు దక్కించుకున్నాడు. ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సోమవారం నుంచి విధుల్లో చేరనున్నాడు. ఖురేషీ తండ్రి యాసిన్ ఖురేషీ కూడా తెలంగాణలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు. అర్బాజ్ ఖురేషీకి దక్కిన అరుదైన అవకాశం పట్ల తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.




## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

## 25 ఏళ్లు.. రూ.85 లక్షల కోట్లు
### ఎఫ్‌డీఐలకు అడ్డాగా భారత్.. డీపీఐఐటీ




సరళీకృత ఆర్థిక విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు భారత్ కేంద్రంగా మారుతోంది. 2000 సంవత్సరం సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు మధ్య కాలంలో మన దేశం 1,03,340 కోట్ల డాలర్ల (సుమారు రూ.84.5 లక్షల కోట్లు) ఎఫ్‌డీఐని ఆకర్షించింది. పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఆదివారం ఇందుకు సంబంధించిన గణాంకాలు విడుదల చేసింది. ఈక్విటీ పెట్టుబడులు, ఆ పెట్టుబడులపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టడం, ఇతర మూలధన పెట్టుబడులన్నీ ఎఫ్‌డీఐ కోవలోకి వస్తాయి. ఈ పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో 25 శాతం ఒక్క మారిషస్ నుంచే రావడం విశేషం. సింగపూర్ (24 శాతం), అమెరికా (10 శాతం), నెదర్లాండ్ (7 శాతం), జపాన్ (6 శాతం), యూకే (5 శాతం), యూఏఈ (3 శాతం) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది!



మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఇప్పుడు కాంత మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. పీరియాడికల్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమాలో టాలీవుడ్ హల్క్ రానా కీలక పాత్ర పోషిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా యాక్ట్ చేస్తుండగా.. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫెరర్ ఫిల్మ్స్ లిమిటెడ్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్, ప్రశాంత్ పొట్లూరి సంయుక్తంగా గ్రాండ్ గా నిర్మిస్తుండగా.. 1940-50స్ బ్యాక్ డ్రాప్ లో మూవీ రూపొందుతోంది. నవంబర్ 14న వరల్డ్ వైడ్ గా సినిమా విడుదల కానుండగా.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? అయితే కాంత సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. అదేంటంటే.. ఎవర్ గ్రీన్ మూవీ, బ్లాక్ బస్టర్ హిట్ మాయాబజార్ సినిమాకు యూజ్ చేసిన ఓ కెమెరాను ఇప్పుడు కాంత మూవీలో ఉపయోగించారట. ఆ విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి వెల్లడించారు. నిజానికి అది సర్ప్రైజ్ విషయమనే చెప్పాలి. ఎందుకంటే మాయాబజార్ మూవీ విడుదలై కొన్నేళ్లు అవుతుంది. 1957లో రిలీజ్ అయ్యి సినీ ప్రియులను ఎంతగానో అలరించింది. 70 ఏళ్ల కిందట వచ్చిన ఆ సినిమా కోసం వినియోగించిన కెమెరాను ఇప్పుడు మళ్లీ ఉపయోగించడం విశేషం. దీంతో ఆ విషయం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! అయితే కాంత సినిమాకు పాత కెమెరాలను వాడాల్సిన అవసరం వచ్చిందని, అందుకే ఆ కెమెరాను వినియోగించామని రానా తెలిపారు. పాతాళ భైరవి, మాయాబజార్ సినిమాలకు వాడిన మిచెల్ కెమెరాను కాంత మూవీకి గాను వినియోగించామని వెల్లడించారు. అదే సమయంలో ఆ కెమెరా తమకు ఎలా వచ్చిందో కూడా రానా తెలిపారు. రానా తండ్రి, ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు.. కొన్నేళ్ల క్రితం వాహిని స్టూడియో నుంచి మిచెల్ కెమెరాను తీసుకున్నారట. ఇప్పుడు దాన్ని రానా.. కాంత మూవీ కోసం అందుబాటులోకి తెచ్చారు. అయితే ఆ కెమెరాతో షూట్ చేసిన ఓ షాట్.. ట్రైలర్ లో కూడా యాడ్ చేశామని రానా రివీల్ చేశారు. మొత్తానికి మరో రెండు రోజుల్లో కాంత సినిమా విడుదల కానుండగా.. మిచెల్ కెమెరాతో షూట్ చేసిన సీన్స్ ఎలా ఆకట్టుకుంటాయో వేచి చూడాలి.

# అందుకే వరుస సినిమాలు చేయలేదు..




అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్. సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలు రావడం అనేది అంత సులభం కాదు.. కొంతమందికి అదృష్టం వరించి వరుస అవకాశాలు వస్తే.. మరికొంతమంది ఎంత ప్రయత్నం చేసినా అవకాశాలు రాక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంకొంతమంది కమర్షియల్ సినిమాలలో నటించడం ఇష్టం లేక కథకు ప్రాధాన్యతనిస్తూ.. సెలెక్టెడ్ గా పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఈ విషయాలు తెలియక సినీ ప్రేక్షకులు మాత్రం ఎందుకో వారికి అవకాశాలు రావడం లేదు అంటూ చెవులు కొరుక్కుంటున్న విషయం తెలిసిందే. దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది! అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్.. ఇన్ని రోజులు సరైన సక్సెస్ కోసం ఎదురుచూసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ దుర్గా పాత్రలో అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన తర్వాత టాక్సిక్ రిలేషన్స్ ఉన్న ఈ జనరేషన్లో ఇలాంటి ఒక ఫ్రెండ్ ఖచ్చితంగా ఉండాలి అని అటు అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అంతలా ప్రతి ఒక్కరికి ఈ పాత్ర కనెక్ట్ అయిపోయింది. ఈ పాత్రతో అందరిని ఆకట్టుకుంది అను ఇమ్మానుయేల్. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? ఇదిలా ఉండగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కోసం హైదరాబాద్ వచ్చిన ఈమె ఇంటర్వ్యూలో పాల్గొని.. ఇన్ని రోజులు ఎందుకు సినిమాలకు దూరంగా ఉంది అనే విషయంపై ప్రస్తావిస్తూ.. "ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక, దీక్షిత్ జంటగా నటించారు. స్త్రీ దృక్కోణం నుండి ఈ కథ వెలువడింది. అమ్మాయిల గురించి మంచిగా చెప్పే సినిమా ఇది. దీనిని వాస్తవంగా వినిపించేలా నేనే డబ్బింగ్ కూడా చెప్పాను. ముఖ్యంగా థియేటర్లలో ఈ సినిమా చూస్తున్నప్పుడు కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు కూడా చెప్పట్టు కొట్టడం గమనించిన నాకు ఇది చాలా బాగా కనెక్ట్ అయ్యింది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! నా గత చిత్రాల విషయానికి వస్తే.. నేను గడిచిన నా సినిమాల పట్ల ఇప్పటికీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాను. ఒక నటిగా ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఒక సంతృప్తి అనేది ఉండాలి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, నాగచైతన్య, అల్లు అర్జున్, కార్తి, నాని, శివ కార్తికేయన్ లాంటి పెద్ద స్టార్స్ తో నటించాను. కానీ నా కెరియర్లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు అనిపిస్తోంది. ఎందుకంటే కమర్షియల్ చిత్రాలలో నటించడం వల్ల నటిగా నాకు ఎటువంటి సంతృప్తి లభించలేదు. నాలుగు డాన్స్ స్టెప్పులు వేయించి.. కొన్ని డైలాగులు చెప్పిస్తారు అంతే . ఇక అందుకే ఇకపై కమర్షియల్ సినిమాలు చేయకూడదని నిర్ణయించుకున్నాను. %ూశ్రీంశీ =ఖుం% - స్పిరిట్ లో మెగాస్టార్.. సందీప్ ఏమన్నాడంటే? ఇప్పుడు కొన్ని కథలు వింటున్నాను. అందులో ఒకటి ఫైనలైజ్ అయింది. త్వరలోనే ఆ విషయాలను ఆ నిర్మాణ సంస్థ మీకు వెల్లడిస్తుంది అంటూ అను చెప్పుకొచ్చింది. ప్రస్తుతం అనూ ఇమ్మాన్యుయేల్ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అను చెప్పింది బట్టి చూస్తే నిజంగానే ఈమెకు కమర్షియల్ చిత్రాలలో నటించడం ఇష్టం లేదా? లేక కమర్షియల్ చిత్రాలలో అవకాశాలు రావడం లేదా? అంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# శర్వానంద్ బైకర్.. ప్రెట్టీ బేబీ శాంపిల్..!



బైకర్ సినిమా నుంచి ఇదొక క్రేజీ సాంగ్ గా రాబోతుంది. ప్రెట్టీ బేబీ అంటూ హీరోయిన్ ని పొగుడుతూ హీరో పాడే పాటలా దానికి తగినట్టుగానే అదిరిపోయే స్టెప్పులు ఉండేలా ఉన్నాయి. ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ లీడ్ రోల్ లో అభిలాష్ రెడ్డి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా బైకర్. ఇండియాలోనే మొదటి బైక్ రేసర్ నేపథ్యంతో వస్తున్న సినిమాగా ఈ బైకర్ స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తుంది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ, ప్రమోద్ ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి రీసెంట్ గా ఒక టీజర్ రాగా సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. ఇక జిబ్రాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ప్రెట్టీ బేబీ సాంగ్ ప్రోమో వచ్చింది. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? యమహా బైక్ మీద స్టెప్పు ఇంప్రెస్.. బైకర్ సినిమా నుంచి ఇదొక క్రేజీ సాంగ్ గా రాబోతుంది. ప్రెట్టీ బేబీ అంటూ హీరోయిన్ ని పొగుడుతూ హీరో పాడే పాటలా దానికి తగినట్టుగానే అదిరిపోయే స్టెప్పులు ఉండేలా ఉన్నాయి. ముఖ్యంగా ప్రెట్టీ బేబీ ప్రోమోలో యమహా బైక్ మీద స్టెప్పు ఇంప్రెస్ చేసింది. శర్వానంద్, మాళవిక నాయర్ జోడీ ఆకట్టుకుంది. బైకర్ సినిమా మీద శర్వానంద్ చాలా కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. సినిమాకు జిబ్రాన్ మ్యూజిక్ యాడెడ్ అడ్వాంటేజ్ అవుతుంది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! అభిలాష్ ఈ సినిమాతో తెలుగు ఆడియన్స్ కి %ఖీ%1 రేసర్ స్థాయిలో బైక్ రేస్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని చూస్తున్నారు. ఐతే ఈ జోనర్ సినిమాలు పెద్దగా రాలేదు. అందుకే శర్వానంద్ ఈ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాడు. అంతేకాదు సినిమా కోసం రియల్ స్టంట్స్ కూడా చేశాడని చెబుతున్నారు. డిసెంబర్ 6న రిలీజ్ లాక్ చేసిన బైకర్ నుంచి ఫస్ట్ సాంగ్ గా ప్రెట్టీ బేబీ ప్రోమో వచ్చింది. ఇక ఫుల్ సాంగ్ ని గురువారం రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. %ూశ్రీంశీ =ఖుం% - స్పిరిట్ లో మెగాస్టార్.. సందీప్ ఏమన్నాడంటే? శర్వానంద్ కి అర్జెంట్ గా ఒక హిట్.. యువి క్రియేషన్స్ బ్యానర్ ఈ సినిమా మీద భారీ బడ్జెట్ పెడుతున్నట్టు తెలుస్తుంది. సినిమా రషెస్ చూసే ఆడియన్స్ కి తప్పకుండా ఒక మంచి సూపర్ థ్రిల్ అందిస్తుందని చిత్ర యూనిట్ భావిస్తున్నారు. శర్వానంద్ కి అర్జెంట్ గా ఒక హిట్ కావాలి అందుకే బైకర్ కోసం చాలా కష్టపడుతున్నాడు. ఈ సినిమాలో తన లుక్, స్టైల్ అన్నీ కూడా అదిరిపోతాయని అంటున్నారు. ఈ సినిమా కోసమే సిక్స్ ప్యాక్ కూడా చేశాడు శర్వానంద్. ఈమధ్య వరుస సినిమాలు ఫెయిల్యూర్ అవ్వడంతో శర్వానంద్ ఎలాగైనా సరే బైకర్ తో హిట్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. శర్వానంద్ బైకర్ ప్రెట్టీ బేబీ సాంగ్ ప్రోమో అయితే ఇంప్రెస్ చేసింది. ఫుల్ సాంగ్ ఎలా ఉండబోతుందో చూడాలి. శర్వానంద్, మాళవిక ఈ సాంగ్ లో మాస్ స్టెప్పులతో అలరించేలా ఉన్నారు.

# 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది!




'పుష్ప', 'యానిమల్' లాంటి భారీ బ్లాక్‌బస్టర్ల తర్వాత, నేషనల్ క్రష్ రష్మిక మందన్న.. రూట్ మార్చి, పూర్తి స్థాయి ఫీమేల్ సెంట్రిక్ ఎమోషనల్ డ్రామా 'ది గర్ల్ ఫ్రెండ్'తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. నవంబర్ 7న రిలీజైన ఈ సినిమాపై మొదటి నుంచీ ఒకటే క్వశ్చన్.. "యాక్షన్, మాస్ కాకుండా.. కేవలం ఎమోషన్‌ను నమ్ముకున్న ఈ సినిమాను ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటారా?" అనేది హాట్ టాపిక్ గా మారింది. ఫైనల్‌గా, ఆ ప్రశ్నకు బాక్సాఫీస్ నంబర్లే సమాధానం చెప్పేశాయి. 'ది గర్ల్ ఫ్రెండ్' టీమ్ అనౌన్స్ చేసిన దాని ప్రకారం, ఈ సినిమా 5 రోజుల్లోనే వరల్డ్‌వైడ్‌గా 20.4 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఇది మామూలు ఫీట్ కాదు. ముఖ్యంగా, ఒక ఫీమేల్ లీడ్ చేసిన, కంటెంట్ బేస్డ్ రొమాంటిక్ డ్రామాకు ఈ రేంజ్ నంబర్స్ రావడం చాలా సాలిడ్ విషయం. ఈ సినిమాకు మొదటి రోజు స్లో స్టార్ట్ వచ్చినా, ఆ తర్వాత పుంజుకున్న తీరు ట్రేడ్‌ను ఆశ్చర్యపరిచింది. ఈ సినిమా సక్సెస్‌కు అసలు సిసలు ప్రూఫ్.. మండే టెస్ట్. చాలా సినిమాలు వీకెండ్ ముగిశాక సోమవారం డల్ అయిపోతాయి. కానీ 'ది గర్ల్ ఫ్రెండ్'.. సోమవారం రోజున, మొదటి రోజు కంటే ఎక్కువ కలెక్షన్లను రాబట్టింది. ఇది ప్యూర్ పాజిటివ్ మౌత్ టాక్‌తో మాత్రమే సాధ్యం. "సినిమా బాగుంది, ఎమోషన్స్‌కు కనెక్ట్ అవుతున్నాం" అని ఆడియన్స్ ఫిక్స్ అవ్వడంతో, వీక్ డేస్‌లో కూడా బుకింగ్స్ స్ట్రాంగ్‌గా నడిచాయి. మేకర్స్ వదిలిన పోస్టర్‌లో తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఇక్కడ ఫెయిల్ అవ్వలేదు అనే లైన్ చాలా డెప్త్ ఉంది. ఎందుకంటే, రష్మిక లాంటి స్టార్ హీరోయిన్.. స్టార్ హీరో పక్కన కాకుండా, కంటెంట్‌ను నమ్మి సినిమా చేయడం ఒక పెద్ద రిస్క్. ఆ రిస్క్‌కు, ఆ నమ్మకానికి తెలుగు ఆడియన్స్ సాలిడ్ హిట్‌తో సమాధానం చెప్పారు. "మంచి కంటెంట్ ఇస్తే, మేం ఆదరిస్తాం" అని మరోసారి ప్రూవ్ చేశారు. నిజానికి, 20.4 కోట్లు అనేది ఒక స్టార్ హీరో మాస్ సినిమాకు 5 రోజుల్లో వచ్చే నంబర్ కాకపోవచ్చు. కానీ, 'ది గర్ల్ ఫ్రెండ్' లాంటి జానర్‌కు, దాని బడ్జెట్‌కు ఇది చాలా సాలిడ్ అండ్ రెస్పెక్టబుల్ ఫిగర్. ముఖ్యంగా, ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమా హాఫ్ మిలియన్ డాలర్ (డాలర్స్ 500%ఖ%ం) మార్క్‌ను దాటేయడం.. ఈ వరల్డ్‌వైడ్ గ్రాస్‌కు పెద్ద బూస్ట్ ఇచ్చింది. ఓవరాల్‌గా, 'ది గర్ల్ ఫ్రెండ్' బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఇక సెకండ్ వీకెండ్ లో లెక్క ఎంతవరకు పెరుగుతుందో చూడాలి.

# ఇంత కాన్ఫిడెన్స్ ఏంటి సామీ..

**సెట్స్ కోసమే అంత బడ్జెటా? నేచురల్ స్టార్ నాని నటిస్తున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.**



నేచురల్ స్టార్ నాని నటిస్తున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన దసరా సినిమా ఆల్రెడీ మంచి హిట్ అవడంతో ది ప్యారడైజ్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా దసరా సినిమాను మించేలా ప్యారడైజ్ ను ప్లాన్ చేస్తున్నాడు శ్రీకాంత్. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ప్యారడైజ్ దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది! ఆల్రెడీ నాని ముక్కు రింగు, పచ్చ బొట్టు, పొడవాటి జడలతో సరికొత్త లుక్ లో కనిపించగా, ప్యారడైజ్ నుంచి ఇప్పటికే వచ్చిన గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో శరవేగంగా జరుగుతుండగా, తాజాగా మేకర్స్ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ ను వేయిస్తున్నట్టు తెలుస్తోంది. రూ.7.5 కోట్లతో భారీ సెట్ హైదరాబాద్ లోని ఫేమస్ ఫలక్‌నుమా ప్యాలెస్ ను పోలి ఉండే ఓ ఇంటి సెట్ ను ది ప్యారడైజ్ కోసం వేస్తున్నారని, ఈ సెట్ ను నిర్మించడానికి మేకర్స్ సుమారు రూ.7.5 కోట్లను ఖర్చు చేస్తున్నారని, ఈ భారీ సెట్ ను హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మూవీ కోసం హైదరాబాద్ శివార్లలో సుమారు 30 ఎకరాల్లో ఓ భారీ స్లమ్ ను సెట్ వేయగా ఇప్పుడు మరో భారీ సెట్ వేయడం విశేషం. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? త్వరలోనే మరో గ్లింప్స్ చూస్తుంటే మేకర్స్ ది ప్యారడైజ్ సినిమాకు బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. ఆల్రెడీ ఓ భారీ బడ్జెట్ తో ఎంతో పెద్ద స్లమ్ సెట్ ను వేసిన మేకర్స్ ఇప్పుడు మరో భారీ సెట్ వేస్తున్నారంటే కంటెంట్ పై వారికున్న కాన్ఫిడెన్స్ కనిపిస్తుంది. ఇదిలా ఉంటే ఈ మూవీ గురించి మరో అప్డేట్ కూడా వినిపిస్తోంది. ది ప్యారడైజ్ నుంచి డిసెంబర్ చివర్లో లేదా జనవరి స్టార్టింగ్ లో మరో గ్లింప్స్ ను రిలీజ్ చేయాలని టీమ్ భావిస్తుందని తెలుస్తోంది. ఆల్రెడీ ప్యారడైజ్ నుంచి మొదట్లో ఓ గ్లింప్స్ రిలీజ్ చేసి దాంతో ఆడియన్స్ కు మ్యాడ్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ను ఇచ్చిన చిత్ర బృందం ఈసారి గ్లింప్స్ లో ఏం ప్లాన్ చేసిందో తెలుసుకోవాలని ఆడియన్స్ ఎంతో ఆతృతగా ఉన్నారు. %ూశ్రీంశీ =ఖుం% - 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! %ూఐజవతీఅంవఎవత్% మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు యంగ్ సెన్సేషన్ అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. వచ్చే ఏడాది మార్చి 26న తెలుగు, హిందీ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో రిలీజ్ కానున్న ఈ మూవీ ఓ వైపు షూటింగ్ చేసుకుంటూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కూడా జరుపుకుంటోంది.

# రూ.35 కోట్ల పారితోషికం... లోకేష్‌కి మాత్రమే సాధ్యం!



తమిళ్‌తో పాటు తెలుగు, హిందీ ఇతర భాషల ప్రేక్షకులను తన విక్రమ్, ఖైదీ, లియో సినిమాలతో మెప్పించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్. ఇటీవల ఈయన రజనీకాంత్ మూవీ 'కూలీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. విక్రమ్ సినిమా రేంజ్‌లో కూలీ ఆడుతుందని, తప్పకుండా రూ.1000 కోట్ల సినిమాగా కూలీ నిలుస్తుందని అభిమానులు ఆశ పడ్డారు. కానీ కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు. సినిమాలోని భారీ స్టార్‌కాస్ట్ వసూళ్లు రాబట్టడంలో విఫలం అయింది. ఆకట్టుకోని కథ, కథనం అంటూ రివ్యూలు వచ్చాయి. కూలీ సినిమా సూపర్ హిట్ అయ్యి ఉంటే ఆమీర్ ఖాన్‌తో మూవీ ప్రారంభం అయ్యేది లేదంటే రజనీకాంత్, కమల్ హాసన్‌లతో లోకేష్ కనగరాజ్ ఒక పాన్ ఇండియా మల్టీస్టారర్ మూవీని మొదలు పెట్టేవాడు. కానీ ఆ రెండు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు అనే విషయం తెల్సిందే. దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది! విక్రమ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్... విక్రమ్ సినిమా తర్వాత లోకేష్ కనగరాజ్ స్థాయి ఒక్కసారిగా పెరిగింది. అంతే కాకుండా ఆయన దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు చాలా మంది హీరోలు ముందుకు వచ్చారు. కానీ కూలీ సినిమా తర్వాత మొత్తం సీన్ రివర్స్ అయింది. ఆయనకు వచ్చిన ఆఫర్లు వెనక్కి వెళ్లి పోయాయి, దర్శకుడిగా ఆయన్ను చాలా మంది పక్కన పెట్టారు అంటూ తమిళ మీడియాలో పుంకాను పుంకాలుగా రూమర్స్ వచ్చాయి. ఒకరు ఇద్దరు హీరోలు మొదట ఓకే చెప్పి ఆ తర్వాత నో అన్నారు అంటూ వార్తలు వచ్చాయి. అజిత్ తో సినిమా అంటూ ప్రచారం జరిగింది. అంది కూడా లేదు అని తేలిపోయింది. ఇప్పుడు నటుడిగా లోకేష్ కనగరాజ్ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు. దర్శకుడిగా నిరుత్సాహపరిచిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చేందుకు గాను అంతా రెడీ అయింది. అతి త్వరలోనే ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన ఉంటుంది. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? లోకేష్ కనగరాజ్ హీరోగా మూవీ... అరుణ్ మతేశ్వరన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు డీసీ అనే టైటిల్‌ను కన్ఫర్మ్ చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్ ఏకంగా రూ.35 కోట్ల పారితోషికంను అందుకుంటున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. నటుడిగా లోకేష్‌కి ఇది మొదటి సినిమా అనే విషయం తెల్సిందే. గతంలో ఒకటి రెండు సార్లు అలా స్క్రీన్ పై కనిపించినా, పూర్తి స్థాయి పాత్రలో నటించేది మాత్రం ఇదే మొదటి సారి. పైగా ప్రధాన పాత్రలో నటిస్తున్నది కూడా ఇదే ప్రథమం కావడంతో ఆయన సినిమాపై పెద్దగా అంచనాలు ఉండక పోవచ్చు అని విశ్లేషకులు అంటున్నారు. కానీ నిర్మాతలు మాత్రం ఈ సినిమాలో నిర్మించేందుకు గాను రూ.35 కోట్ల పారితోషికం ఇవ్వడం ద్వారా సినిమాను దాదాపుగా రూ.100 కోట్ల బడ్జెట్‌తో రూపొందించబోతున్నట్లు తెలుస్తోంది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! %ూఐజవతీఅంవఎవత్% భారీ బడ్జెట్ మూవీగా డీసీ మేకింగ్.. హీరోగా ఇప్పటి వరకు ఒక్క సినిమాను చేయని లోకేష్ కనగరాజ్ ను హీరోగా పెట్టి మీడియం రేంజ్ బడ్జెట్ మూవీ తీయడమే నిర్మాతకు రిస్క్ అనడంలో సందేహం లేదు. అలాంటిది ఏకంగా వంద కోట్ల సినిమాను ఎలా తీస్తున్నారు అంటూ చాలా మంది సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. హీరోగా మొదటి సినిమాకు ఈ స్థాయిలో పారితోషికం తీసుకోవడం కేవలం లోకేష్ కనగరాజ్ కి మాత్రమే చెల్లిందని, ఈ స్థాయిలో పారితోషికం గతంలో ఏ హీరో తమ అరంగేట్ర మూవీకి తీసుకుని ఉండరు అంటున్నారు. ఇప్పుడు ఉన్న స్టార్ హీరోల్లో చాలా మంది హీరోల యొక్క మొదటి సినిమా బడ్జెట్ కూడా రూ.35 కోట్లు ఉండి ఉండదు అనేది విశ్లేషకుల మాట. ఇప్పుడు కూడా కొత్త హీరోలు, స్టార్ కిడ్స్ ఎంట్రీ ఇస్తున్న సినిమాలకు ఈ స్థాయిలో పారితోషికం తీసుకోవడం లేదు. ఈ ఘనత కేవలం లోకేష్ కనగరాజ్‌కి మాత్రమే దక్కిందని ఆయన సన్నిహితులు, తమిళ సినీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. పారితోషికం విషయమై యూనిట్ సభ్యుల నుంచి అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.